ప్రజాశక్తి
సోమవారం 2 సెప్టెంబర్ 2024
5
విజయనగరం

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి ఆపాలని, యుద్ధాలను ప్రోత్సహిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని డిమాండ్‌చేస్తూ సిఐటియు ఆధ్వర్యాన గరివిడిలో శాంతి ర్యాలీ నిర్వహించారు. - ప్రజాశక్తి, గరివిడి

- కొనసాగుతున్న వర్షాలు
- రిజర్వాయర్లలో భారీగా పెరిగిన నీటి మట్టాలు
- 41.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు
- క్షేత్ర స్థాయిలో ముందు జాగ్రత్త చర్యలు
- పలు చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు

తీర ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

అంతటా అప్రమత్తం

ప్రజాశక్తి-విలేకర్ల బృందం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా జిల్లాలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా అధికార యంత్రాంగం అప్రమత్తం అయ్యింది. ఆదివారం పలు మండలాల్లో వర్షాలు కురవగా, జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి మట్టాలు భారీగా పెరిగాయి. చెరువుల్లో నీరు చేరింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ సూచనలకు అనుగుణంగా అధికారులు క్షేత్ర స్థాయికి తరలి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. సముద్ర తీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రమాద కరంగా ఉన్న కల్వర్టుల పరిశీలించారు. మండల నోడల్ అధికారులుగా నియమించిన అధికారులు నిరంతరం మండలాల్లోనే ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. తాగునీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకున్నారు. సురక్షిత నీరు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పలు గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి వ్యాధులపై సర్వే ప్రారంభించారు. తీరప్రాంతాల్లో అధికారులు నిరంతరం సముద్ర తీరాన్ని, అలల తీవ్రతను పర్యవేక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రానికి సమాచారం అందజేస్తున్నారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. హుటాహుటిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను ప్రారంభించారు.

రిజర్వాయర్ల నీటి మట్టాలు

రిజర్వాయరు	కెపాసిటీ	ప్రస్తుత నీటిమట్టం
తాటిపూడి	297 అడుగులు	291 అడుగులు
మడ్డువలస	65 మీటర్లు	64.38 మీటర్లు
వట్టిగెడ్డ	121.62 మీటర్లు	115.52 మీటర్లు
ఆండ్ర	146 మీటర్లు	141.01 మీటర్లు
వెంగళరాయ	161మీటర్లు	159.94మీటర్లు
పెద్దగెడ్డ	213.8 మీటర్లు	213.6 మీటర్లు
తోటపల్లి	105 మీటర్లు	103.8 మీటర్లు

కాలువలను యుద్ధ ప్రాతిపదికన శుభ్రం చేయిస్తున్నారు. వ్యాధుల నివారణ పట్ల గ్రామాల్లో ప్రజలకు చైతన్యం కలిగిస్తున్నారు. గెడ్డలు, వాగులు, నదులు పొంగి ప్రవహిస్తుండటంతో, ఇరిగేషన్ అధికారులు రంగంలోకి దిగారు. చెరువుల వద్ద గండ్లు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. కాజ్ వే, వంతెనల వద్ద కాపలా పెట్టారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూములు పని చేస్తున్నాయి. జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్. సేతు మాధవన్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, అవసరమైన ఆదేశాలను జారీ చేస్తున్నారు.

నేడు విద్యాసంస్థలకు సెలవు

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో ముందు జాగ్రత్త చర్యగా ప్రభుత్వం సోమవారం విద్యా సంస్థలకు సెలవు ప్రకటించింది. ఈ మేరకు సోమవారం జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థలను మూసివేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.



జారిపోతున్న మారిక రోడ్డు

వేపాడ: మండలంలోని కరకవలస పంచాయతీ పరిధిలో గల మారిక గిరిజన గ్రామానికి సుమారు 7 కిలోమీటర్లు వేసిన రోడ్డు గత మూడు రోజులుగా పడుతున్న వర్షాలకు పూర్తిగా దెబ్బతింది. దీంతో మారిక గిరిజనులు దిగుకు రావడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ మారిక గిరిజనులకు రోడ్డు సౌకర్యం మాత్రం పూర్తి స్థాయిలో నిర్మించలేదని వర్షాకాలంలో ఇది మరింత ఇబ్బందిగా ఉంటుందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డును బాగుచేయాలని కోరుతున్నారు.

ఎటువంటి నష్టం జరగకూడదు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయనగరం కోట

వాయుగుండం కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఎటువంటి నష్టం వాటిల్లకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు, మండల నోడల్ అధికారులు, ఆర్‌డిఒలతో ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల ప్రభావాన్ని తెలుసుకున్నారు. నదులు, రిజర్వాయర్లు, చెరువుల్లోని నీటి మట్టంపై ఆరా తీశారు. భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఆయా శాఖలు తీసుకున్న ముందు జాగ్రత్త చర్యలను సమీక్షించారు. జిల్లాలో ఆదివారం కొంత తెరిపి నిచ్చినప్పటికీ, ఇంకా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కలెక్టర్ చెప్పారు. ఈ వర్షాల కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తత కొనసాగించాలని సూచించారు.

మండల నోడల్ అధికారులు మండలాల్లోనే ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. వైద్య శిబిరాలను కొనసాగించా లన్నారు. తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే తరలించేందుకు పునరావాస కేంద్రాలను, ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు. జిల్లా స్థాయితోపాటు, డివిజన్, మండల స్థాయిలో కూడా కంట్రోల్ రూములను ఇప్పటికే ఏర్పాటు చేశామని, ఇక్కడ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండి, పరిస్థితిని పర్యవేక్షించాలని, అవసరమైన సహాయ సహకారాలను అందించాలని ఆదేశించారు. కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి వరద నీరు పారే సమయంలో వాటిపై నుంచి ఎవరూ వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా అప్రమత్తంగా ఉండాలి : ఎస్‌ఇ

విజయనగరంటౌన్ : వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ మువ్వల లక్ష్మణరావు తెలిపారు. తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదని, తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోవద్దని తెలిపారు. విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోవద్దన్నారు. విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియ చేయాలన్నారు. బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసు కోవాలన్నారు. ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదనీ సూచించారు. ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్ల పెట్టిన వస్తువును ముట్టాలని సూచించారు. వర్షం పడుతున్నప్పుడు టివి, ఫ్రిడ్జ్, కంప్యూటర్‌లను స్విచ్ ఆఫ్ చేయాలని సూచించారు. ఇంటికి వచ్చే సర్వీస్ వైర్ డ్యామేజ్ అయితే సంబంధిత అధికారి జెఎల్‌ఎం, ఎఎల్‌ఎం, ఎల్‌ఎం , ఎఇ దృష్టికి తీసుకెళ్లాని సూచించారు.

కాల్పులు జరిపి దోపిడీకి పాల్పడిన ముగ్గురు అరెస్టు

మరో ఇద్దరి కోసం గాలింపు : డిఎస్‌పి

ప్రజాశక్తి-గరివిడి

విజయనగరం నుండి రాజాం వైపు గతనెల 21న రాత్రి 10.30 గంటల సమయంలో బైక్‌పై వెళ్తున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రానకి చెంది ప్రస్తుతం రాజాంలో బంగారు పనులు చేస్తున్న దిల్వార్ హుస్సేన్ మాలిక్, షేక్ నజీర్ (యజమాని) గరివిడి మండలం అప్పన్నవలస వద్ద తుపాకీతో కాల్పులుజరిపి, నగలు అపహరించుకుపోయిన నిందితుల్లో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో డిఎస్‌పి పి.శ్రీనివారావు ఇందుకు సంబంధించిన వివరాలను విలేకర్లకు వెల్లడించారు.

రాజాం వెళ్తున్న బంగారం వ్యాపారులను నిందితులు అడ్డగించి, కంటిలో కారం కొట్టి, వారివద్దనున్న బంగారు వస్తువులు ఇవ్వాలని తుపాకితో కాల్పులు జరిపి, ఇనుప రాడ్‌తో కొట్టారు. తమ వద్ద ఎటువంటి వస్తువులు లేవని చెప్పడంతో వారి వద్ద రెండు మొబైల్ ఫోన్లు, రూ. 2800 నగదు దోచుకొని పోయారు. ఈ క్రమంలో నిందితులు దిల్వార్ హుస్సేన్ మాలిక్ పై నాటు తుపాకితో కాల్పులు జరపగా, నజీర్ పై మరో వ్యక్తి ఇనుప రాడ్ తో దాడికి పాల్పడ్డారు. దిల్వార్ హుస్సేన్ వారి బెదిరింపులకు లొంగకుండా వారి వద్ద గల బంగారు వస్తువులు బయట పారేశారు. నిందితులు జరిపిన దాడిలో వారిద్దరికీ గాయలవ్వడంతో రాజాం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది, గరివిడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌పి ఆదేశాల మేరకు డిఎస్‌పిశ్రీనివాసరావు, చీపురుపల్లిసిఐ జి.శంకర్రావు, సిసిఎస్‌సిఐ ఎ.సత్యనారాయణ కేసు దర్యాప్తు చేపట్టారు. ముబారక్ మొల్ల, బప్పి, రహీమ్, అబ్బిర్ హుసేన్ మొల్ల, నఫీరుద్దీన్ ఘాజీ పశ్చిమ బెంగాల్ నుండి గోల్డ్ స్మిత్ లు గా పని చేస్తూ, వేర్వేరు ప్రాంతాల్లో నివసిస్తూ, పనులు చేసుకుంటున్నారు. దిల్వార్ హుస్సేన్ మాలిక్, యజమాని షేక్ నజీర్ వద్ద గోల్డ్ స్మిత్ గా పని చేస్తూ, వారానికి రెండు సార్లు విజయనగరం వచ్చి, వారు తయారు చేసిన బంగారు వస్తువులకు హోల్ మార్క్ వేయించి, తిరిగి రాజాం వస్తున్నట్లుగా గుర్తించారు. సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ప్లాన్ వేసి ఈ దోపిడీకి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో ముబారక్ మొల్ల, అబ్బిర్ హుస్సేన్ మొల్ల, నఫిరుద్దీన్ ఘాజిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.మిగతా వారి కోసం గాలిస్తున్నట్లు డిఎస్‌పి తెలిపారు. ఈ కేసు ఛేధనలో క్రియాశీలకంగా పని చేసిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్‌పి వకుల్‌జిందాల్ అభినందించారు. సమావేశంలో చీపురుపల్లి సిఐ జి.సత్యనారాయణ, సీసీఎస్ సిఐ ఎ.సత్యనారాయణ, గరివిడి ఎస్‌ఐ ఎల్. దామోదరరావు పాల్గొన్నారు.

వర్షాలకు కూలిన ఇల్లు

వంగర: గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని ఓనిఅగ్రహారం గ్రామంలో ఆవు చిన సూర్యనారాయణకు చెందిన రేకు ఇల్లు ఆదివారం ఉదయం ఒక్కసారిగా కూలిపోయింది. ఆ ఇంట్లో సూర్యనారాయణతో పాటు భార్య సాయికుమారి, పిల్లలు మొత్తం ఐదుగురు నివసిస్తున్నారు. అయితే ఇల్లు కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

అక్కడక్కడా వర్షాలు

ఆదివారం జిల్లాలో అక్కడక్కడా వర్షాలు కురిసాయి. జిల్లా మొత్తంగా సరాసరిన 41.6 మిల్లీమీటర్ల వర్షం పడింది. అత్యధికంగా రేగిడి ఆముదాలవలస, రామభద్రపురం మండలాల్లో 9.4 మి.మీ. వర్షం కురవగా, అత్యల్పంగా తెర్లాం కొత్తవలస, బొండపల్లి మండలాల్లో 1 మి.మీ. వర్షం పడింది. గుర్ల, గరివిడి, ఎస్.కోట, వేపాడ, లక్కవరపుకోట, జామి, విజయనగరం, పూసపాటిరేగ, డెంకాడ, భోగాపురం, బాడంగి మండలాల్లో వర్షం కురవలేదు.

లోతట్టు ప్రాంతాల్లో కమిషనర్ పరిశీలన

విజయనగరం టౌన్ : నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య నగరంలో వివిధ ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితులను గమనించారు. లోతట్టు ప్రాంతాలకు చేరుకుని అక్కడ నెలకొన్న పరిస్థితులను అంచనా వేశారు. వర్షపు నీరు ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు రింగ్ రోడ్డులో నగరపాలక సంస్థకు చెందిన భవనాన్ని సచివాలయంగా మార్చాలని ఆదేశించారు. సింగపూర్ సిటీ కి వెళ్లే మార్గంలో కోమటి చెరువు వద్ద పాక్షిక మరమ్మతులు చేపట్టి రహదారిని సరిచేయాలని చెప్పారు. గంట స్తంభం వద్ద రోడ్లపై చెత్తలు వేయకుండా చూడాలని పారిశుధ్య పర్యవేక్షకులకు ఆదేశించారు

గుండెపోటుతో హెచ్‌ఎం తిరుపతిరావు మృతి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నెల్లిమర్ల మండలం పారసాం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దన్నాన తిరుపతిరావు గుండె పోటుతో మరణించారు.

శనివారం రాత్రి నీరసంగా ఉందని నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. పరీక్షించిన వైద్యులు విశాఖపట్నం తీసుకెళ్లాలని సూచించడంతో వెంటనే అక్కడికి తరలించారు. అయితే అప్పటికే గుండె పోటు తీవ్రం కావడంతో ఆయన మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఆదివారం ఉదయం ఆయన మృతదేహాన్ని విజయనగరం తరలించి, ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు చూసేందుకు అర్ధగంటపాటు ఉంచారు. అనంతరం ఆయన స్వగ్రామం పాచిపెంటకు అంబులెన్సులో తరలించారు. వ్యాయామ ఉపాధ్యాయులుగా, స్కూల్ గేమ్స్ కార్యదర్శిగా, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు సంఘం అధ్యక్షులుగా ఆయన సేవలందించారు. తిరుపతిరావుకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతికి ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు నివాళులర్పించారు.

సిటియులో ఇండిక్-ట్రైబాలజీ కోర్సు ప్రారంభిస్తాం

వైస్ ఛాన్సలర్ కట్టిమని

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

గిరిజన యూనివర్శిటీలో 'ఇండిక్-ట్రైబాలజీ' అనే కోర్సును ప్రారంభిస్తామని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కట్టమని తలెఇపారు. ఈ అంశంపై రెండు రోజుల కార్యశాల సిటియులో జరిగింది. కార్యక్రమంలో ప్యాట్రన్‌గా పాల్గొన్న ప్రొఫెసర్ టివి కట్టిమని మాట్లాడుతూ దేశంలో గిరిజన సముదాయాలు కళలు, సంగీతం, నృత్యం, సంప్రదాయ ఆచారాల ద్వారా సాంస్కృతిక కథనాలు, జ్ఞాన వ్యవస్థలను సంరక్షించడంలో చేసిన కృషిని ప్రశంసించారు. ఇలాంటి కార్యశాలలు గిరిజన వారసత్వాన్ని ఆధునిక విద్యతో అనుసంధానించడంలోను, ఆదివాసీ జ్ఞానాన్ని పరిరక్షించడంలోను, గిరిజన సంఘాలను శక్తివంతం చేయడంలోనూ కీలకంగా వ్యవహరిస్తాయని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హ్యూమానిటీస్ డిపార్ట్మెంట్ మాజీ డీన్, ప్రొఫెసర్ పంచానన్ మోహంతి, రిసోర్స్ పర్సన్ గా పాల్గొని, గిరిజన భాషలను పునరుద్ధరించి, డాక్యుమెంట్ చేసి, ప్రచారం చేయాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. ఐఐటి బాంబేకు చెందిన ప్రొఫెసర్ ఆశిష్ పాండే భారత జ్ఞాన వ్యవస్థ, గిరిజన పారిశ్రామికత అభివృద్ధి ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్, డీన్లు ప్రొఫెసర్ సారత్ చంద్ర బాబు, ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా, ప్రోగ్రామ్ చైర్ పర్సన్ డా. కె. సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయ తాగునీటి పైపులైనుకు భూసేకరణ

ప్రజాశక్తి - భోగాపురం

విమానాశ్రయానికి మొదటి విడతలో తాగునీటి సరఫరా కోసం ప్రస్తుతానికి పైపులైను పనులు జరుగుతున్నాయి. ఇందులో కొంత రైతుల జిరాయితీ భూముల్లో నుంచి పైపులైను వేయాల్సి ఉంది. ఇందుకోసం అధికారులు మరోసారి భూసేకరణకు సిద్ధమయ్యారు. నందిగాం, కోట భోగాపురం రెవెన్యూ గ్రామాల్లో మొత్తం 33సెంట్లు భూసేకరణ చేసేందుకు నిర్ణయించారు. ఈ మేరకు రెవెన్యూ అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. విడతలో తాగునీటిని చంపావతి నదిలో మాల నందిగాం సమీపంలో బావులు నిర్మించి సరఫరా చేసేందుకు అధికారులు నిర్ణయించారు. మాల నందిగాం నుంచి విమానాశ్రయం వరకు 14 కిలో మీటర్ల పైపులైన్లు పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి చంపావతి నదిలో రెండు బావులను నిర్మిస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.27 కోట్లను మంజూరు చేసింది. కాని మాల నందిగాం సమీపంలో ఈ పైపులైన్లు వేసేందుకు రహదారి, ప్రభుత్వ భూమి లేకపోవడంతో జిరాయితీ భూముల్లో నుంచి వేయాల్సిన పరిస్థితి వచ్చింది. అందుకు అవసరమైన భూమిని సేకరించాల్సి ఉంది. ఇందుకోసం ఇటీవలి సర్వే చేసిన అధికారులు కోట భోగాపురం, నందిగాం రెవెన్యూ గ్రామాల్లో భూసేకరణ చేయాలని నిర్ణయించారు. సుమారు 18 మంది రైతులకు చెందిన భూముల్లో నుంచి ఈ పైపులైను వేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. సెంటుకు నష్ట పరిహారం ఎంత ఇస్తారనేది ఇంకా అధికారులు నిర్ణయించలేదు. ప్రస్తుతం భోగాపురంలో విమానాశ్రయం నిర్మాణంలో భాగంగా సెంటుకు ప్రాథమికంగా రూ.52వేలు ధర నిర్ణయించి ఉన్నారు. ఇదే ధర ఇచ్చే అవకాశం ఉన్నట్లు కొంత మంది అధికారులు చెబుతున్నారు.

నోటిఫికేషన్ జారీ చేసిన అధికారులు

నోటిఫికేషన్ జారీ చేశాం

పైపులైను, అప్రోచ్ రోడ్డు కోసం ఉన్నతాధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. సుమారు 33 సెంట్లు భూమి అవసరమని గుర్తించాం. నందిగాం, కోట భోగాపురం రెవెన్యూ పరిధిలో ఈ భూములు ఉన్నాయి. పరిహారం ఎంత అనేది ఇంకా నిర్ణయించలేదు.

ఎం. సురేష్, తహశీల్దారు, భోగాపురం

ఎంవిఆర్ కృష్ణాజీని సన్మానిస్తున్న ఎమ్మెల్సీ పి.రఘువర్మ, ఇంజినీరింగ్ శాఖ అధికారులు

కృష్ణాజీ సేవలు సమాజానికి ఉపయోగపడాలి

ఉద్యోగ విరమణ సన్మాన సభలో ఎమ్మెల్సీ రఘువర్మ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పార్వతీపురం మన్యంజిల్లా పంచాయతీ రాజ్ జిల్లా అధికారిగా విధులు నిర్వమించిన ఉద్యోగ విరమణ చేసిన ఎంవిఆర్ కృష్ణాజి ఇక ముందు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి.రఘువర్మ ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ అనేది వృత్తికి గాని మనిషికి కాదని అన్నారు. ఎంవిఆర్ కృష్ణాజి ఉద్యోగ విరమణ సన్మానసభ జిల్లా పరిషత్‌లో మన్యం జిల్లా ఇంజినీరింగ్‌శాఖ ఆధ్వర్యాన ఆదివారం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న రఘువర్మ మాట్లాడుతూ కృష్ణాజి ఉద్యోగం, ఉద్యమం రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ఎన్నో విజయాలు అందుకున్నారని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్‌ఇ బి.ఉమాశంకర్, మెప్మా పీడీ బి.సుధాకర్ రావు, డ్వామా పీడీ కె.రామచంద్రరావు, పంచాయతీ రాజ్ రిటైర్డ్ ఎస్‌ఇలు కెఎన్‌వి ప్రసాద్, జిఎస్‌ఆర్ గుప్తా మాట్లాడుతూ కృష్ణాజీ ఏక కాలంలో బహుముఖ కార్యక్రమాలు చేయగలరని అన్నారు. ఒక పక్క ఉద్యోగం, మరో పక్క ఉద్యమం చేయడం, ఇవి కాకుండా పుస్తకాలు రాయడం, పిహెచ్‌డి చేయడం చిన్న విషయం కాదన్నారు. ఆయన ఉద్యోగ జీవితంలో అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు, అటు ప్రజలందరి ఆధారాభిమానాలు చూరగొన్నారని తెలిపారు. ఎంవిఎన్ వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలుశాఖల అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ కు చెందిన రిటైర్డ్ ఇంజనీరింగ్ అధికారులు కృష్ణాజీతో ఉన్న తమ అనుబంధాలను గుర్తు చేసుకున్నారు. అంతకుముందు ముందు కృష్ణాజీ రాసిన 'ఈ తనం విద్యార్థులకు జీవన నైపుణ్యాలు' అనే పుస్తకాన్ని రఘువర్మ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పిఆర్ ఇఇ కెజిఇజె నాయడు, డిఇఇలు శర్మ ప్రసాద్ నాయడు, రిటైర్డ్ డిఇ దివాకర్, జెవివి నాయకులు పాల్గొన్నారు.

అక్టోబర్ నుంచి ఎంబిబిఎస్ తరగతులు

- మొదటి, ద్వితీయ సంవత్సరాలకు అనుగుణంగా ప్రమాణాలు
- అందుబాటులోకి రానున్న మైక్రో బయాలజీ, ఫామోకాలజీ, పేథాలజీ తదితర విభాగాలు
- మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.పద్మలీల

ఈ ఏడాది అక్టోబర్ మొదటి వారం నుంచి ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమౌతాయని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.పద్మలీల తెలిపారు. ఈలోపు కౌన్సిలింగ్ పూర్తి కానుందని స్పష్టం చేశారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఎంబిబిఎస్ తరగతులకు అనుగుణంగా కళాశాల పరిధిలోని బోధన, వైద్య ప్రమాణాలు ఉన్నాయన్నారు. ఈ ఏడాది నుంచి మైక్రో బయాలజీ, ఫామోకాలజీ, పేథాలజీ తదితర విభాగాలు కళాశాల, ఆసుపత్రిలో అందుబాటులోకి రానున్నట్లు వివరించారు. ఈ వారం తనను కలిసిన ప్రజాశక్తికి ఆమె ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

- ప్రజాశక్తి, విజయనగరం ప్రతినిధి



☞ **కళాశాలలో మొత్తం మెడికల్ సీట్లు ఎన్ని? ఏయే కేటగిరీకి ఎన్నెన్ని?**

మొత్తం 150 మెడికల్ సీట్లు మంజూరయ్యాయి. ఇందులో జనరల్ కేటగిరీకి 64 సీట్లు కేటాయించారు. దీనికి నామమాత్రపు ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. బి -కేటగిరిలో 45సీట్లు ఉంటాయి. సీటు ఒక్కింటికి రూ.12లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. సి-కేటగిరీలో 19 ఉంటాయి. ఆలిండియా కోటాలో 22 సీట్లు ఉన్నాయి. ఒక్కోసీటుకి రూ.20లక్షలు.

☞ **కౌన్సిలింగ్ ఎప్పటికి పూర్తవుతుంది.**

ఇప్పటికే ఆలిండియా కోటా సీట్లకు మొదటి దశ కౌన్సిలింగ్ పూర్తయ్యింది. రాజస్థాన్ నుంచి ఇద్దరు, కేరళ, ఒడిశా నుంచి ఒక్కొక్కరు చొప్పున మొత్తం నలుగురు విద్యార్థులు జాయిన్ అయ్యారు. రెండో దశ కౌన్సిలింగ్ త్వరలోనే పూర్తి కానుంది. ఇది పూర్తయిన కొద్దిరోజుల వ్యవధిలోనే జనరల్, బి, సి - కేటరీల కౌన్సిలింగ్ కూడా ప్రారంభ మౌతాయి. సెప్టెంబర్ నెలాఖరు నాటికి మొత్తం అడ్మిషన్లు పూర్తి కానున్నాయి. మొదటి సంవత్సరం తరగతులు ఈ ఏడాది అక్టోబర్ నుంచి ప్రారంభం కానున్నాయి.

☞ **రెండో సంవత్సరంలోకి ఎంతమంది విద్యార్థులు వెళ్తారు?**

గత ఏడాది మొదటి సంవత్సరం 149మంది విద్యార్థులు జాయిన్ అయ్యారు. వీరంతా పరీక్షలు రాశారు. విద్యార్థులంతా రెండో సంవత్సరంలోకి వెళ్తారనే ఆశాభావంతో ఉన్నాం. ఫలితాలు త్వరలోనే విడుదల కానున్నాయి. పరీక్ష తప్పినవారు నెలరోజుల వ్యవధిలో నిర్వహించబోయే సప్లిమెంటరీ పరీక్షలు రాసుకోవచ్చు. అందులోనూ పరీక్ష తప్పితే మళ్లీ మొదటి సంవత్సరంలోనే కొనసాగాల్సివుంటుంది.

☞ **సెకెండ్ ఇయర్‌కి తగ్గట్టు ప్రమాణాలు ఉన్నాయా?**

నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనల ప్రకారం రెండో సంవత్సరం ఎంబిబిఎస్ తరగతులకు అవసరమైన బోదన, వైద్య ప్రమాణాలు, భవనాలు ఉన్నాయి. చాలా రోజుల క్రితమే ఎన్‌ఎంసి అధికారులు వర్చువల్ పద్ధతిలో కళాశాలను, ఆసుపత్రిని పరిశీలించారు. వైద్యసేవలు, మౌలిక సదుపాయాల కల్పన, పోస్టుల భర్తీ పట్ల ఎన్‌ఎంసి అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

☞ **గత ఏడాది అందుబాటులోకి వచ్చిన విభాగాలేమిటి?**

సర్వజన ఆసుపత్రిలో చాలా కాలంగా అనేక వైద్యసేవలు అందుబాటులో ఉన్నప్పటికీ మెడికల్ కాలేజీకి అటాచ్‌డ్‌గా మారిన తరువాత న్యూరాలజీ, న్యూరోసర్జరీ, నెఫ్రాలజీ సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు, అనాటమీ, హిస్టాలజీ విభాగాలు అందుబాటులోకి వచ్చాయి. స్కిల్ ల్యాబ్‌లు, అవసరమైన తరగతి గదులు, ల్యాబ్స్, పరిపాలనా విభాగం, హాస్టల్ భవనం, ప్రొఫెసర్ ఛాంబర్లు వంటివి కూడా గత ఏడాది అకడమిక్ ఇయర్ ప్రారంభం నాటికే పూర్తయ్యాయి.

☞ **ఈ ఏడాది ఏయే విభాగాలు అందుబాటులోకి వస్తాయి?**

రెండో సంవత్సరం తరగతులు ప్రారంభం నాటికి మైక్రో బయాలజీ, ఫామోకాలజీ, పేథాలజీ, ఫోరెన్సిక్ మెడి సిన్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాలు ఏర్పాటు కానున్నాయి. గ్యాస్ట్రో ఎంట్రాలజీ, కేన్సర్, యూరాలజీ సూపర్ స్పెషాలిటీ విభాగాల ఏర్పాటుకు ఇండియన్ మెడికల్ కమిషన్ నుంచి అనుమతులు వచ్చాయి. ఈ విభాగాల న్నింటికీ వైద్యపోస్టులు కూడా మంజూరయ్యాయి. తరగతుల నిర్వహణకు గదులు తయారయ్యాయి. తరగతి గదుల్లో ఫర్నీచర్ పూర్తిస్థాయిలో సమకూర్చాం. లేబొరేటరీలోని యంత్ర పరికరాలు, హాస్టల్‌లోని కుర్చీలు, బెంచీలు వంటి ఫర్నీచర్ కూడా రెడీగా ఉంది.

☞ **ప్రస్తుతం కళాశాల పరిధిలో బెడ్స్ ఎన్ని ఉన్నాయి. ఒపి ఎలా ఉంటోంది?**

మహారాజా సర్వజన ఆసుపత్రి, ఘోషాసుపత్రి కలిపి మెడికల్ కళాశాల పరిధిలోకి వస్తాయి. ప్రస్తుతం ఈ రెండు చోట్లా కలిపి మొత్తంగా 605 పడకలు ఉన్నాయి. రోజూ సరాసరిగా 1000 నుంచి 1200 వరకు ఓపి ఉంటోంది. ఇందుకు తగ్గట్టే వైద్యులు, సిబ్బంది, ల్యాబొరేటరీ, ఇతర సదుపాయాలు ఉన్నాయి.

నదీ పరివాహక ప్రాంతాల్లో అప్రమత్తం

ప్రజాశక్తి- బొబ్బిలి

వర్షాలు విస్తారంగా కురవడంతో వేగావతి నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఎం.శ్రీను కోరారు. పారాధి వద్ద వేగావతి నదిను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విస్తారంగా వర్షాలు కురవడంతో నది తీవ్రత ఎప్పుడు పెరుగుతుందో తెలియదని, నది పరివాహక ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నదిలో ప్రజలు, రైతులు దిగవద్దని కోరారు. పారాది వంతెన పక్కన నిర్మించిన కల్వర్టు నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని వెల్లడించారు.

బొబ్బిలి : ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బేబినాయన

తుపాను నష్టం నివారణకు చర్యలు

తుపాను నష్టం నివారణకు చర్యలు తీసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి తెలిపారు. పట్టణంలో విస్తారంగా వర్షాలు కురవడంతో ఆమె ఆదివారం పర్యటించారు. జయప్రకాష్ పాఠశాల రోడ్డు, రామటాకీస్ వద్ద నీరు నిల్వ ఉండడంతో వాక్యూమ్ ట్యాంకర్‌తో నీటిని తోడి ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నారు. తుపాను ప్రభావంతో ఎటువంటి నష్టం జరగకుండా చూసేందుకు అధికారులను అప్రమత్తం చేశామన్నారు. పాత బొబ్బిలి రోడ్డుపై వరదనీరు ప్రవహించడంతో పరిశీలించి రోడ్డుపైకి నీరు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో చర్చించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆమెతో మున్సిపల్ అధికారులు వున్నారు.

కాలువలు ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు

పాతబొబ్బిలి రోడ్డు, పొలాల్లో ఆక్రమణకు గురైన సాగునీటి కాలువలను గుర్తించి తొలగింపునకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు వరదనీరు పాతబొబ్బిలి రోడ్డుపైకి రావడంతో ప్రజలు, వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు, వాహనదారులు ఇబ్బందులను తెలుసుకున్న ఎమ్మెల్యే బేబినాయన మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మితో కలిసి ఆదివారం పరిశీలించారు. పంట పొలాల్లో ఉన్న వరదనీరు వెళ్లే కాలువలు ఆక్రమణకు గురికావడంతో వరదనీరు రోడ్డుపైకి వస్తున్నట్లు గుర్తించి ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని బేబినాయన హామీ ఇచ్చారు. రోడ్డుపైకి నీరు రాకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, అధికారులు ఉన్నారు.

రేగిడి: నాగావళి ఉధృతిని పరిశీలిస్తున్న తహశీల్దార్ ఎల్లారావు

నాగావళిని పరిశీలించిన తహశీల్దార్

రేగిడి: మండలంలో సంకిలి గ్రామ సమీపం నాగావళి నదిని తుపాను కారణంగా వరద ఉధృతిని ఆదివారం స్థానిక తహశీల్దార్ ఎల్లారావు పరిశీలించారు. తుపాను వల్ల ఎగువ ప్రాంతాల్లో పడిన వర్షానికి తోటపల్లి, మడ్డువలస రిజర్వాయర్ నుంచి అవుట్ ఫ్లో ఏ విధంగా ఉందో తహశీల్దార్ పరిశీలించారు. నదీ పరివాహక ప్రాంతమైన బొడ్డవలస, కొమెరి, వెంకటాపురం, తునివాడ, వెంకంపేట, చెలికానివలస, ఆర్.ఆముదాలవలస తదితర గ్రామాల ప్రజలు తుపాన్ వరదలకు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇప్పటికే ఆయా వరద ముంపు గ్రామాల్లో విఆర్ఒ, విఆర్ఎలను స్థానికంగా ఉంచామన్నారు. ఆయనతో పాటు విఆర్ఒ గోపాలనాయుడు, మురళీ ఉన్నారు.

సవాల్‌గా మారిన సమస్యలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నూతన నగర పాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నల్లనయ్యకు నగర పాలక సంస్థ సమస్యలతో, పలు సవాల్‌తో స్వాగతం పలికింది. ఆయనకు నగరాభివృద్ధి, పాలకపవర్గాన్ని కలుపుకొని వెళ్ళడంలో అనేక సవాళ్లు స్వాగతం పలుకుతున్నాయి. నగర పాలక సంస్థ కమిషనర్‌లుగా అనేక మంది బాధ్యతలు చేపట్టినప్పటికీ నగరాభివృద్ధికి వారి పాలన మార్కును చూపించలేకపోయారు. కేవలం కమిషనర్‌గా ఉన్నాం, అధికార పార్టీ నేతలు చెప్పింది చేస్తే చాలు అన్నా చందంగా వ్యవహరించారు తప్ప సొంత నిర్ణయాలు అమలు చేసి నగరాభివృద్ధికి వారి మార్కును చూపించలేని పాలన సాగించారు. ప్రధానంగా నగరంలో అభివృద్ధి మాట అటుంచితే నగర పాలక సంస్థ కార్యాలయానికి ఆమడ దూరంలో ఉన్న ప్రధాన కాలువ వ్యవస్థను సరిచెయ్యలేని పరిస్థితి. నగరంలో పురాతన కాలువలు తప్ప పెద్ద కాలువ నిర్మాణానికి నోచుకోలేదు. ఫలితంగా సాధారణ వర్షం పడితే నగర పాలక సంస్థ కార్యాలయం నీటిలో తేలాల్సిన దుస్థితి. 15 ఏళ్ల క్రితం ప్రతిపాదించిన అండర్ గ్రౌండ్ కాలువ వ్యవస్థ కేవలం పేపర్లకే పరిమితమైంది. దీంతో వర్షాకాలం వస్తే కాలువ సమస్య తలనొప్పిగా మారుతోంది. దీని పరిష్కారం కోసం ఏమి చేస్తారో వేచి చూడాల్సిందే. మరో వైపు నగర పాలక సంస్థ కార్యాలయం పక్కన, ఎదురుగా ఉన్న వందలాది షాపులు అద్దెకు ఇచ్చుకోలేని దుస్థితిలో పాలకులు, అధికారులు ఉన్నారు. దీంతో కోట్లాది రూపాయిల నగర పాలక సంస్థకు రావాల్సిన ఆధాయానికి గండి పడుదంది. దీనిపై కొత్త కమిషనర్ దృష్టి సారించాలని నగర వాసులు కోరుతున్నారు.

కమిషనర్ దృష్టి సారించేనా?

చెరువుల రక్షణకు చర్యలు తీసుకునేనా

నగరంలో చిన్నా పెద్దా కలిపి వందల సంఖ్యలో చెరువులు ఉన్నాయి. నేడు ఆ చెరువులు కబ్జాలకు గురవుతున్నాయి. నగరంలో ఇప్పటికే దాసన్నపేట చెరువు, ఎర్ర చెరువు, కాట వీధి నల్ల చెరువు, బుచ్చెన్నెకొనేరు, అయ్యకొనేరు, నగరం చుట్టూ ఉన్న గాజులరేగా, కేవిఎల్ పురం, అయ్యన్నపేట, కామాక్షి నగర్ చెరువులు కబ్జాకు గురయ్యాయి. పెద్ద చెరువు చుట్టూ కబ్జాకు గురి అవుతుంది. అయినా పట్టించుకునే వారు కరువయ్యారు. వీటితో పాటు కోట్లాది రూపాయిల విలువ చేసే మున్సిపల్ స్థలాలు సైతం కబ్జాకు గురవుతన్నాయి. గత పాలన కాలంలో వెయ్యికి పైగా స్థలాలు పట్టాలు చేయించి అప్పటి అధికార పార్టీ కార్యకర్తలకు అప్పగించేశారు. ఇప్పటకీ కబ్జాలపై ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యలు పరిష్కార వేదికకు ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. వీటిపై కొత్తగా వచ్చిన కమిషనర్ దృష్టి సారించాలని నగర వాసులు కోరుతున్నారు.

కార్యాలయ పరిపాలన గాడిన పడేనా..?

నగర పాలక సంస్థ కార్యాలయం ఉద్యోగులు, అధికారులు పని తీరుపై దృష్టి సారించి పాలన గాడిన పెట్టాల్సిన అవసరం కొత్త కమిషనర్ పై ఉంది. గత కొంత కాలంగా అధికారులు పని తీరుపై, సిబ్బందితో పని చేయించే విషయంలో గత కమిషనర్లు విఫలమయ్యారనే విమర్శలు ఉన్నాయి. దీనిపై దృష్టి సారించాలని కోరుతున్నారు. పారిశుధ్యం నిర్వహణ మెరుగుపడాల్సిన అవసరం ఉంది. కార్మికులు సంఖ్య తక్కువ పని భారం ఎక్కువగా ఉంది. మరో వైపు చెత్త తరలించి వాహనాలు పని తీరుపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. దీంతో పాటు ఆదాయం పెంపుపై కూడా దృష్టి సారించాల్సి ఉంది. ఇప్పటకీ నగర పాలక సంస్థకు బకాయిలతో కలుపుకొని సుమారుగా రూ.90 కోట్లు రావాల్సి ఉంది. పన్నుల వసూలలో నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉంది. ఐదు నెలలు కాలంలో కేవలం 15 కోట్లు కూడా ఆదాయం రాలేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చును. పాలకుల్లో కూడా సమన్వయం లేక ఇబ్బంది ఎదురవుతుంది. దీనిపై కూడా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ నల్లనయ్య దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న కమిషనర్ నల్లనయ్య

అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు

డిఎస్‌పి ఆర్.గోవిందరావు

ప్రజాశక్తి- డెంకాడ

గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి ఆర్.గోవిందరావు అన్నారు. మండలంలోని బొడ్డవలసలో స్థానిక ఎస్ఐ ఎ. సన్యాసినాయుడ ఆధ్వర్యంలో కొత్త చట్టాల పై అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అందరూ సోదరభావంతో మెలగాలని ఎటువంటి గొడవలు పడకూడదని సూచించారు. గ్రామాల్లోనే సమస్యలు పరిష్కరించుకోవాలని, అక్కడ పరిష్కారం కానీ సమస్యలు గొడవలు పోలీసుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. గ్రామాల్లో గంజాయి మత్తు పదార్థాలు అమ్మినా, కొనుగోలు చేసినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం షాపులు, బాణా సంచ వంటి వాటిని తయారు చేసినా, అమ్మినా నేరమని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పెద్దలు, యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డెంకాడ: మాట్లాడుతున్న డిఎస్‌పి ఆర్.గోవిందరావు

మహిళా భద్రతకు అధిక ప్రాదాన్యత

రామభద్రపురం: మహిళా భద్రతకు అధిక ప్రాదాన్యత ఇస్తున్నామని బొబ్బిలి రూరల్ సిఐ నారాయణరావు తెలిపారు. ఆదివారం కొండకెంగువలో ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో చట్టాల అమలులో ప్రజా సహకారం కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షనే ధ్యేయంగా గ్రామస్తులు సహకరించాలని కోరారు. పాత కక్షలు విడనాడి సోదరభావంతో మెలగాలని హితవు పలికారు. రాబోయే వినాయక చవితి ఉత్సవాలు ఆనందంగా జరుపు కోవాలని, మండపాల నిర్వహణకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని తెలిపారు. రహదారి భద్రతా ప్రమాణాలు ప్రతి ఒక్కరూ పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచామని, గ్రామాల్లో గంజాయి, నాటుసారా, అక్రమ మద్యం అమ్మకాలు జరిపితే ఎంతటి వారిపైనైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కంచుపల్లి సుజాత, నాయకులు కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, సత్యంనాయుడు, యువత పాల్గొన్నారు.

సూపర్‌వైజర్ల ఎన్నిక ఏకగ్రీవం

విజయనగరం టౌన్ : విజయనగరం జిల్లా ఐసిడిఎస్ ఉద్యోగుల సంఘం, సూపర్‌వైజర్లు, ఇఒలు కేడర్ సంఘం ఎన్నికలు ఆదివారం ఎన్జీవో భవనంలో ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల అధికారిగా విశాఖ, శ్రీకాకుళం జిల్లాల నుంచి జె .రేఖ వాణి, కె ఉమా విశాఖపట్నం జిల్లా మరియు కె.ఉమా, జిల్లా జనరల్ సెక్రటరీ సురేష్ వ్యవహరించారు. అధ్యక్షులుగా ఎర్రయ్యమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

ఒమ్మిలో నీమాస్త్రం తయారీ

ప్రజాశక్తి- నెల్లిమర్ల

మండలంలోని ఒమ్మి గ్రామంలో ఆదివారం ఐసిఆర్‌పి ఎ. రామలక్ష్మి రైతులకు నీమాస్త్రం తయారీపై అవగాహన కల్పించారు. ఈ నీమాస్త్రం అన్ని రకాల పంటలకు చీడ పీడలు తెగుళ్ళ నివారణకు మేలు చేస్తుందన్నారు. ఇది మూడు నెలలు వరకు నిల్వ ఉంటుందని రైతులు వినియోగించుకోవచ్చునని చెప్పారు.

మొక్కలు నాటి పర్యావరణానికి ఊపిరి పోద్దాం

ప్రజాశక్తి - కొత్తవలస

మొక్కలను నాటుదాం.. పర్యావరణానికి ఊపిరి పోద్దామని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. లక్కవరపుకోట మండలంలోని గోల్డ్ స్టార్ స్టీల్ ఎక్స్‌చేంజ్ ఇండియా కర్మాగారంలో సిఎండి అతుల్ భట్, ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆదివారం ఉదయం మనం-వనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం మనం-వనం కార్యాక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. వృక్ష సంపదతో ఆహ్లాదకర వాతావరణం ఉంటుందన్నారు. హాయినిచ్చే నీడతో పాటు, అందమైన పూలు, ఫలసాయంతో మానవ జాతి మనుగడకు వృక్షాలు ఎంతో మేలు చేస్తాయన్నారు. కాలుష్యానికి విరుగుడుతో పాటు ఆరోగ్యానికి తోడు వృక్షాలేనన్నారు. గత కొన్నేళ్లుగా చెట్లను వివిధ రకాల అవసరాల పేరుతో విచ్చలవిడిగా కొట్టేయడంతో వాయుకాలుష్యం పెరిగిందన్నారు. కాలుష్య రక్కసి కారణంగా అనారోగ్య సమస్యలూ వెంటాడుతున్నాయన్నారు. కాలుష్య నివారణకు కూటమి ప్రభుత్వం 'వన మహోత్సవం' కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో, రోడ్లకు ఇరువైపులా మొక్కల్ని నాటాలని, వాటిని నాటి వదిలేయకుండా పెంచే బాధ్యత కూడా ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కకు నీరు పోస్తున్న ఎమ్మెల్యే కోళ్ల, సిఎండి అతుల్ భట్

మాజీ ఎంపిటిసి మరణం పార్టీకి తీరని లోటు

ప్రజాశక్తి- బాడంగి

మండలంలోని పూడివలస మాజీ ఎంపిటిసి పూడి సూర్యనారాయణ మరణం టిడిపికి తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు అన్నారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సూర్యనారాయణ శనివారం రాత్రి మృతి చెందారు. ఆదివారం టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబుతో కలిసి మాజీ ఎంపిటిసి పార్థివ్ దేహంపై టిడిపి జెండాను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెంటు రాజా మాట్లాడుతూ తన తాత తెంటు లక్ష్మనాయుడు, తండ్రి జయ ప్రకాష్, తనతో కలిపి మూడు తరాలు నాయకులతో కలిసి రాజకీయం చేసిన ఘనత సూర్యనారాయణకి దక్కుతుందన్నారు. పార్టీ పెట్టినప్పటి నుంచి నేటి వరకూ టిడిపిలో ఉంటూ పార్టీ గెలుపునకు కృషి చేశారన్నారు. ఆయనతో పాటు సర్పంచ్‌లు రెడ్డి తవిటి నాయుడు, ఆవు సత్యనారాయణ ఉన్నారు.

పార్థివ దేహంపై టిడిపి జెండాను కప్పుతున్న తెంటు రాజా

కొత్త బొద్దాంలో వైద్య శిబిరం

వేపాడ: మండలంలోని బొద్దాం పిహెచ్‌సి పరిధిలో గల కొత్త బొద్దాంలో ఆదివారం కలెక్టర్ ఆదేశాలు మేరకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి జ్వరపీడితులను పరిశీలించి వైద్యం అందించారు. డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ వేడి నీటిని తాగాలని, తీసుకునే ఆహారం, ఇంటి చుట్టు ప్రధానంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గుంటలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని చెప్పారు. ఈ వైద్య శిబిరంలో 62 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. సూపర్‌వైజర్ మూర్తి, శేఖర్ బాబు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పాతబొబ్బిలిలో దేశతల్లి వారాలు

బొబ్బిలి: పాతబొబ్బిలిలో శ్రీదేశతల్లి వారాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేశతల్లి అమ్మవారి ఘటాలను ఊరేగించి పూజలు చేశారు. ఆల యం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. పూజలలో అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు.

ట్రస్ట్ సేవలు అభినందనీయం : సిఎండి

కొత్తవలస: మారుమూల ప్రాంతంలో గురుదేవ్ చారిటబుల్ ట్రస్ట్ వికలాంగులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని గోల్డ్ స్టార్ స్టీల్ ఎక్స్‌చేంజ్ ఇండియా సిఎండి అతుల్ భట్ అన్నారు. ఆదివారం ట్రస్టును ఆయన సందర్శించారు. ముందుగా ఆయన ట్రస్టు, అనంతరం గురుదేవా హాస్పిటల్, నూతనంగా నిర్మిస్తున్న విజయశ్రీ మెమోరియల్ క్యాన్సర్ హాస్పిటల్ భవనాన్ని సందర్శించారు. ట్రస్ట్ ఫౌండర్ రాపర్తి జగదీశ్ కుమార్ చేస్తున్న సేవలను కొనియాడారు. అతుల్ భట్ నూతనంగా నిర్మిస్తున్న క్యాన్సర్ హాస్పిటల్ కోసం తమ వంతు సహాయం చేస్తానని చెప్పారు. ఆయనతో పాటుగా వైజాగ్ ప్రొఫైల్స్ ఎండి సురేష్ బాబు, ఇమంది శంకర్ రావు తదితరులు ఉన్నారు.

'పొలం పిలుస్తోంది' వాయిదా

గజపతినగరం: 'పొలం పిలుస్తోంది' అనే కార్యక్రమాన్ని వర్షాలు కారణంగా వాయిదా వేస్తున్నట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు మహారాజన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు జిల్లాలలో కురిసిన అధిక వర్షాల కారణంగా వ్యవసాయ సిబ్బంది పంట ఎన్యూమరేషన్‌లో ఉంటారు కాబట్టి ఈ నెల 3వ నుంచి జరగాల్సిన కార్యక్రమాన్ని ఈ నెల 10వ తారీక నాటికి వాయిదా వేసినట్లు ఆయన వెల్లడించారు.

వైఎస్ఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

గజపతినగరం: దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని వైసిపి నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులకు పలు సూచనలు చేశారు. గ్రామాల్లోని వైఎస్ఆర్ విగ్రహాలను శుభ్రపరిచి, రంగులు వేసి అలంకరణ చేయాలన్నారు. ప్రతి చోట పూలమాలతో నివాళులు అర్పించడంతో పాటు, పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోగులకు ఆసుపత్రిలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేయాలని కోరారు.

క్వారీ వాహనాల రాకపోకలతో ఏర్పడిన గొయ్యి

భోగాపురం : మండలంలోని రామచంద్ర పేట వెళ్లే జంక్షన్ వద్ద క్వారీ లారీల రాకపోకలతో రహదారి పై గొయ్యి ఏర్పడింది. కానీ క్వారీ యజమానులు ఈ గొయ్యిని పూడ్చేందుకు ముందుకు రావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు రోజుల నుంచి కురిసిన వర్షాలకు గొయ్యి నిండిపోవడంతో ఇందులో నుంచే రాకపోకలు చేయాల్సిన పరిస్థితి దాపురించింది. ఇ నిత్యం తిరిగే క్వారీల లారీలతోనే గొయ్యి ఏర్పడిందని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నగర పంచాయతీ మేనేజర్ బదిలీ

రాజాం: నగర పంచాయతీ కార్యాలయ మేనేజర్ ఎం.వి. నాగరాజుకు బదిలీ అయ్యింది. ఆయన సుమారు ఆరేళ్లుగా రాజాంలో పని చేశారు. కొన్ని సందర్భాల్లో ఇంఛార్జి కమిషనర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. ఒకే కార్యాలయంలో ఐదేళ్లు గా సర్వీస్ పైబడిన వారికి బదిలీల్లో భాగంగా ఆయనకు బొబ్బిలి బదిలీ అయింది. ఆయనతో పాటు రాజాంలో అకౌంట్ అధికారిగా పనిచేస్తున్న గోపి కూడా బొబ్బిలి మున్సిపాలిటీకి బదిలీ చేశారు. ఏలేశ్వరం మున్సిపాలిటీ మేనేజర్‌గా పనిచేస్తున్న శ్రీనివాసరావు ..ఇక్కడికి మేనేజర్‌గా బదిలీ పై వస్తున్నారు. ఈయన గతంలో రాజాం మున్సిపాలిటీలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేశారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు

గంట్యాడ: స్థానిక పైడితల్లి నాయుడు బిఇడి కళాశాలలో మండలంలో పనిచేస్తున్న ఆర్‌పిఎంపిలకు, ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహేంద్ర హాస్పిటల్ డాక్టర్ మహేంద్రగిరి మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో మలేరియా, డెంగి, ఫ్లూ బ్రైన్ అనే వ్యాధులు ఎక్కువగా కనిపిస్తున్నాయని మూడు రోజులు నుండి జ్వరం తగ్గకున్నా చిగుళ్ల నుండి రక్తస్రావం శరీరంపై ఎర్రటి దద్దుర్లు వంటి లక్షణాలు ఉంటే తప్పకుండా వైద్యుని సంప్రదించి రక్త పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయశంకర్ కృష్ణ, జిల్లా అధ్యక్షులు గెద్ద చిరంజీవి, మహేంద్ర హాస్పిటల్ ఎఓ నాయుడు, సీనియర్ ఆర్‌ఎంపి నాయకులు రొంగలి రమేష్‌నాయుడు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యుపిఎస్ శాశ్వత పరిష్కారం కాదు

విజయనగరం టౌన్ : యుపిఎస్ అమలు చేయడం వలన తాత్కాలిక ఉపశమనమే తప్ప అది ఓపిఎస్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌కు శాశ్వత పరిష్కారం కాదని మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు అన్నారు. ఆదివారం నగరంలో పిఆర్‌టియు సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1 సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట చీకటి రోజు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరి ప్రసాద్ రెడ్డి, విజయనగరం జిల్లా అధ్యక్షులు రవీంద్ర నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావాడ రాంబాబు, శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ, పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజు శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర్ నాయుడు విజయనగరం అర్బన్ ప్రధాన కార్యదర్శి చిట్టి రామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు, పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం ప్రేమ సమాజం, పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ జనసేనాని జన్మదినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం పైడిమాంబ దేవాలయంలో ప్రత్యేక పూజలు, బాబామెట్టలో మొక్కలు నాటడం, కోరుకొండ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం,కంటి వైద్య శిబిరం, పేదలకు బియ్యం, చీరలు పంపిణీ, దుప్పాడ గ్రామంలో విద్యార్థులకు పుస్తకాలు, స్వీట్స్ పంపిణీ, 15 వార్డు తెలకల వీధిలో రక్తదాన శిబిరం, పేదలకు దుస్తులు పంపిణీ, అన్నదానం, పూలబాగ్ కాలనీ, మంగళవీధిలో విద్యార్థులకు పుస్తకాలు, స్వీట్స్ పంపిణీ చేస్తామన్నారు.

బైక్ ర్యాలీను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అదితి

ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలబడుతుందని ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు ఉత్సవాల్లో భాగంగా ఈ జంక్షన్ నుండి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు.

సిఎంను కలిసిన మహేష్

ప్రజాశక్తి - వేపాడ

మండల కేంద్రానికి చెందిన జిల్లా ప్రచార కార్యవర్గ సభ్యుడు గోకాడ మహేష్, నియోజకవర్గం బిజెపి సభ్యులు సిఎం చంద్రబాబును ఆయన నివాస కార్యాలయం వద్ద కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు.

రాష్ట్రస్థాయిలో విజయనగరం జట్టు విజయం

ప్రజాశక్తి- నెల్లిమర్ల

ఆగస్టు 30, 31, సెప్టెంబర్ 1 వరకు అనకాపల్లిలో జరిగిన 11వ రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మెన్ సబ్ జూనియర్ అండ్ సీనియర్ టీం ఛాంపియన్షిప్‌ను విజయనగరం జట్టు కైవసం చేసుకుంది. ఉమెన్ టీం ఛాంపియన్షిప్ కూడా సబ్ జూనియర్ అండ్ సీనియర్ విభాగంలో కైవసం చేసుకున్నారు. వీరిని జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ చైర్మన్ లక్ష్మీ నాయుడు, ప్రెసిడెంట్ బెల్లాన లక్ష్మీ నరేంద్ర, సెక్రెటరీ, కోచ్ చల్లా రాము, మధు,శ్రీనివాస్ ఆదివారం అభినందించారు.

విజయం సాధించిన జిల్లా జట్టు సభ్యులు

రోడ్డును బాగు చేయండి మహాప్రభో..!

ప్రజాశక్తి - వేపాడ

తమ గ్రామానికి వెళ్లే రహదారిని బాగు చేయాలని ఆతవ గ్రామస్తులు కోరుతున్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న కడుబండి శ్రీనివాసరావు ఉన్న రోడ్డుని పాడుచేసి కొత్త రోడ్డు వేస్తానని చెప్పి మెటల్ వేసి వదిలేశారని దీంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆతవ గ్రామాన్ని తాను దత్త తీసుకున్నానని రోడ్డుకు నిధులు మంజూరు చేసి రోడ్డు వేయించే బాధ్యత తనదని ఉన్న రోడ్డును పూర్తిగా తొలగించి మెటల్ వేసి వదిలేశారని చెప్పారు. ఇంతలో ఎన్నికలు రావడంతో తనను గెలిపిస్తే రోడ్డు వేస్తానని, తొలి సంతకం రోడ్డు మంజూరు నిధులపైనే పెడతానని హామీ ఇచ్చారని చెప్పారు. ఆయన తరువాత ఓటమి చెందడం కొత్తగా వచ్చిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి రహదారిని పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, రోజు వారీ ప్రయాణికులు నరక యాతన పడుతున్నట్లు చెప్పారు. గ్రామంలో అధికార పార్టీలో రెండు గ్రూపులు ఉండటంతో ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని గ్రూపులు వీడి గ్రామ రహదారికి నాయకులు సహకరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డు బాగు చేయాలని కోరుతున్న గ్రామస్తులు

అక్రమ నిర్మాణాలను తొలగించండి

బొబ్బిలి: పట్టణ పరిధిలో ఉన్న అమ్మిగారి కోనేరు గట్టుపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తొలగించి, ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆలిండియా యూత్ ఫెడరేషన్ (ఎఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో అమ్మిగారి కోనేరు గట్టుపై అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని సిపిఐ ఆధ్వర్యంలో అప్పటి ఆర్‌డిఒకు ఫిర్యాదు చేస్తే దర్యాప్తు చేసి అక్రమ కట్టడాలు నిజమేనని వాటిపై తక్షణమే చర్యలు తీసుకుం టామని చెప్పారని గుర్తు చేశారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని కోరారు.

మట్టివినాయక విగ్రహాలు పంపిణీ

బొబ్బిలి: పర్యావరణ పరిరక్షణకు కోటలో ఆదివారం గ్రీన్ బెల్ట్ సొసైటీ ఆధ్వర్యంలో మట్టివినాయక విగ్రహాలను ఎమ్మెల్యే బేబినాయన పంపిణీ చేశారు. జల కాలుష్యాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణకు మట్టివినాయక విగ్రహాలకు పూజలు చేయాలని బేబినాయన కోరారు. కార్యక్రమంలో గ్రీన్ బెల్ట్ సొసైటీ అధ్యక్షులు ఎస్‌వి రమణమూర్తి, సభ్యులు కృష్ణదాసు, శర్మ, సిహెచ్ అప్పలనాయుడు, టిడిపి నాయకులు ఎ. భాస్కర రావు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **MEESALA SANTOSH KUMAR** S/o Meesala Govinda Rao, Hindu, aged about 29 years, residing at Dr No. 14-43-40, Goddu Vani Palem, Pedda Gantyada, Visakhapatnam District. Changing my name from **MEESALA SANTHQSH KUMAR** to **MEESALA SANTOSH KUMAR** shall hence forth I will be called **MEESALA SANTOSH KUMAR** S/o Meesala Govinda Rao for all purposes.

మహారాజశ్రీ బొబ్బిలి అదనపు జూనియర్ సివిల్ జడ్జి (AJFCM) వారి కోర్టులో
O.S. 71/2009 E.P. 51/2013

Between:-
శ్రీమతి వెంగల సావిత్రమ్మ ......డిక్రీ హోల్డరు
And:-
గొట్టాపు సత్యంనాయుడు ......జడ్జిమెంట్ డెటార్

బహిరంగ వేలం ప్రకటన

పై నెంబరు అమలులో పై డిక్రీ హోల్డరు, ప్రతివాది (JDR) నుంచి రాబట్టుకోలదలచిన బాకీ నిమిత్తం ప్రతివాది హక్కు భుక్తంలో ఉన్న అమలు షెడ్యూలు దాఖలా ఇంటిని బహిరంగ వేలం ద్వారా వేలం వేయుటకు పై అమలును డిక్రీ హోల్డరు దాఖలు చేయగా, పై కోర్టువారు అమలు షెడ్యూలు దాఖలా ఇంటిని **తేది 23-09-2024 ఉదయం గం॥ 10-30 ని॥** లగాయతు బహిరంగ వేలం ద్వారా పై కోర్టులో దిగువ పొందుపరిచిన అమలు షెడ్యూలు దాఖలా ఇంటిని క్రయపరుచుకోగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

జిల్లా : విజయనగరం; మండలం : బొబ్బిలి; గ్రామం : శివడవలస ; వీధి : కోటవీధి, ఆస్తిస్వభావం : నివాసయోగ్యమైన పెంకుటిల్లు; అసెస్‌మెంట్ నెం : 145 ; డోర్ నెం : 3/37 ; కొలతలు : పొడువు : 30 అడుగులు; వెడల్పు : 12 అడుగులు ; హద్దులు : **తూర్పు :** పాటూరి అప్పలనాయుడు గారి ఇల్లు ; **దక్షిణం :** మెయిన్ రోడ్డు (రాజమార్గం) ; **పడమర:** గొట్టాపు అప్పలనాయుడుగారి ఇల్లు; **ఉత్తరం :** బుంగా సింహాచలం గారి యొక్క ఖాళీ స్థలంతో కూడికున్న ఇల్లు.

డిక్రీ హోల్డరు విలువ : రూ. 3,000/-
అమీను విలువ : రూ. 2,00,000/-
JDR విలువ పొందుపరచబడలేదు.
వేలం జరుగు తేదీ : 23-09-2024
(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

పెదపెంకి వెంకట శివప్రసాద్
డిక్రీ హోల్డరు తరుపు న్యాయవాది, బొబ్బిలి

బొబ్బిలి
తేది: 23-08-2024

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
శ్రీ R.V.S.K.K. రంగారావు (బేబినాయన) గారు
MLA, బొబ్బిలి

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
PRAJASAKTI 44 ANNIVERSARY 1981-2024
ప్రత్యేక అనుబంధం
విజయనగరం జిల్లా
సోమవారం 2-9-2024 బొబ్బిలి 8 పేజీలు

అక్షర యజ్ఞంలో మరో అడుగు

తెలుగు నేలపై ప్రారంభమైన మొట్టమొదటి దినపత్రిక ప్రజాశక్తి. 1942లో వారపత్రికగా ప్రారంభమై 1945లో దినపత్రికగా ఎదిగింది. ఈ గమనంలో అనేక ఆటుపోట్లను, ఎత్తుపల్లాలనూ అధిగమించింది. 43 ఏళ్ల క్రితం ప్రజాశక్తి దినపత్రికగా పున:ప్రారంభమై "ప్రతి అక్షరం ప్రజల పక్షం" నినాదంతో 44వ వార్షికోత్సవం జరుపుకొంటున్న సమయం ఇది. పత్రిక ప్రారంభమైంది మొదలు పాఠకుల ఆదరణ, శ్రేయోభిలాషుల సహకారంతో అప్రతిహతంగా పురోగమిస్తోంది. ప్రజా ఉద్యమంలోనూ, పత్రికా రచనల్లోనూ సవ్యసాచిలా రాణించిన మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య దార్శనికతలో 1981 ఆగస్టు 1న విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన ప్రజాశక్తి అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 10 కేంద్రాలకు విస్తరించింది. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో నేడు 8 కేంద్రాల నుండి ప్రచురితమవుతోంది. పత్రికా రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు అక్షరసాయాన్ని అందిస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజల సహకారం, సిబ్బంది నిబద్ధత ఆధారంగా ప్రజాశక్తి పయనం మున్ముందుకు సాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుండి విజయవాడకు తరలి వచ్చిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం కొన్నాళ్లు అద్దెభవనంలో సాగింది. అనంతరం రాష్ట్ర రాజధాని కేంద్రం తాడేపల్లిలో నిర్మించిన సొంత భవనంలో 2020 నవంబరు 6వ తేదీ నుండి కార్యకలాపాలను సాగిస్తూ అప్రతిహతంగా పురోగమిస్తోంది.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం

మరిన్ని వివరాలు 2లో

విద్వాన్ సర్వత్ర జయతే
విద్వాన్ జూనియర్ కాలేజి
R.C.No. 334/E3-3/1997-98
2023 జూనియర్ ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన మా విద్యాకుసుమాలు
465/470 Ch. Sushmitha Ht. No. 2402114513
464/470 B. Deela Rani Ht. No. 2402113886
464/470 G. Mohan Rao Ht. No. 2402114175
463/470 B. Bhargavi Ht. No. 2402113521
462/470 K. Ranjitha Ht. No. 2402113373
462/470 P. Kranthi Ht. No. 2402114345
426/440 P. Gowthami Priya Ht. No. 2402113693
1St Townలో అత్యధిక Pass % సాధించిన విద్వాన్
ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో విద్వాన్ విద్యార్థుల ప్రభంజనం
అడ్మిషన్లు జరుగుచున్నవి
GROUPS: M.P.C. Bi.P.C. (EM & TM)
JEE-MAINS | EAPCET | NEET లకు కోచింగ్ ఇస్తున్న ఏకైక విద్యా సంస్థ
పూల్‌బాగ్, బొబ్బిలి. ఫోన్: 9441443526 8400113344
900 above Marks 57
400 above Marks 81

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
44 TH ANNIVERSARY CELEBRATIONS
శ్రీ R.V.S.K.K. రంగారావు (బేబినాయన) గారు
MLA, బొబ్బిలి
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
పాలవలస గౌరి
TDP ST సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, AP ఎరుకుల సేవా సంఘం అధ్యక్షులు, విజయనగరం జిల్లా, MPTC, Ex.సర్పంచ్
శ్రీమతి పార్వతి
సర్పంచ్, ఎరుకులపాకలు, బాడంగి మండలం విజయనగరం జిల్లా

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
శ్రీ R.V.S.K.K. రంగారావు (బేబినాయన) గారు
MLA, బొబ్బిలి
తెంటు లక్ష్మునాయుడు
మాజీ ఎమ్మెల్యే
బొబ్బిలి

అక్షర యజ్ఞంలో మరో అడుగు

● ప్రజాశక్తి 44 ఏళ్ల ప్రస్థానం



ప్రజాశక్తి ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న పుచ్చలపల్లి సుందరయ్య: శ్రీకాకుళం ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న చౌదరి తేజేశ్వరరావు

తెలుగు నేలపై ప్రారంభమైన మొట్టమొదటి దినపత్రిక ప్రజాశక్తి. 1942లో వారపత్రికగా ప్రారంభమై 45లో దినపత్రికగా ఎదిగింది. ఇప్పటికి ప్రజాశక్తి స్వర్ణోత్సవాన్ని కూడా పూర్తి చేసుకుని పురోగమిస్తోంది. ఈ గమనంలో అనేక ఆటుపోట్లను, ఎత్తుపల్లాలనూ అధిగమించింది. 43 ఏళ్ల క్రితం ప్రజాశక్తి దినపత్రికగా పున:ప్రారంభమై 44వ వార్షికోత్సవం జరుపుకొంటున్న సమయం ఇది. ప్రారంభమైంది మొదలు పాఠకుల ఆదరణ, శ్రేయోభిలాషుల సహకారంతో అప్రతిహతంగా పురోగమిస్తోంది. ప్రజా ఉద్యమంలోనూ, పత్రికా రచనల్లోనూ సవ్యసాచిలా రాణించిన మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య దార్శనికతలో 1981 ఆగస్టు 1న విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన ప్రజాశక్తి అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 10 కేంద్రాలకు విస్తరించింది. నవ్యాంధ్రప్రదేశ్‌లో నేడు 8 కేంద్రాల నుండి ప్రచురితమవుతోంది. పత్రికా రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు అక్షరసాయాన్ని అందిస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజల సహకారం, సిబ్బంది నిబద్ధత ఆధారంగా ప్రజాశక్తి పయనం ముున్ముందుకు సాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుండి విజయవాడకు తరలి వచ్చిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం కొన్నాళ్లు అద్దెభవనంలో సాగింది. ఇప్పుడు 2020 నవంబరు 6వ తేదీన రాష్ట్ర రాజధాని కేంద్రం తాడేపల్లిలో నిర్మాణం పూర్తి చేసుకున్న సొంత భవనం నుండి కార్యకలాపాలను సాగిస్తూ అప్రతిహతంగా పురోగమిస్తోంది.

అవి 1980 సంవత్సరపు చివరి రోజులు. అఖిలపక్ష రైతుఉద్యమం రాష్ట్ర రాజకీయాలను ఉగ్రూత లూపింది. మూడు నెలలపాటు రకరకాల పిలుపులతో రాష్ట్రం వేడెక్కింది. వారపత్రికగా నడుస్తున్న ప్రజాశక్తి ఉద్యమావసరాలకు సరిపోవడం లేదు. మరోవైపు పత్రికల విస్తరణ ఊపందుకుంది. అలాంటి తరుణంలో సిపిఎం పశ్చిమబెంగాల్ కమిటీ నుంచి అనుకోని ప్రతిపాదన వచ్చింది. అరవయ్యో దశకంలో ఆంధ్రప్రదేశ్ కమిటీ తన దినపత్రిక అచ్చు యంత్రాన్ని బెంగాల్ కమిటీకి విక్రయించింది. దానిపైనే అప్పటివరకూ బెంగాల్‌వారు గణశక్తిని సాయంకాలపు పత్రికగా ప్రచురిస్తున్నారు. ఇప్పుడు తాము కొత్త మిషన్ కొంటున్నామని, పాత మిషన్ కావాలంటే అప్పటి ధరకే అందజేస్తామన్నది వారి ప్రతిపాదన. దీనిపై సీనియర్ నాయకులు వెనువెంటనే చర్చించి ఆమోదించారు. ప్రజాశక్తి వారపత్రికను దినపత్రికగా వెలువరించాలని నిర్ణయించారు.

ఆ ప్రకారం 1981 ఆగస్టులో వారపత్రిక ప్రచురణ ఆగింది. 'వారపత్రికగా సెలవు – దినపత్రికగా మీ సేవకు సిద్ధం' అంటూ నాటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, ప్రజాశక్తి దినపత్రిక ప్రథమ సంపాదకులు మోటూరు హనుమంతరావు వీడ్కోలు సంపాదకీయం రాశారు. దినపత్రిక సన్నాహాలు మొదలయ్యాయి. నిజానికి ప్రజాశక్తికి అరవై ఏళ్లకు పైగా చరిత్ర ఉంది. నలభయ్యవ దశకంలో అది ప్రజల పత్రికగా, శ్రమజీవుల వాణిగా పేరొందింది. భాషా సంస్కృతి తదితర అంశాల్లో కూడా ప్రజాప్రయోజనాలకు పట్టం కట్టింది. ఇది సహించలేని వాళ్లు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్– ప్రజాశక్తి పాస్' అంటూ అక్కసు వెలి బుచ్చే వారు. చదువు రాని వాళ్లను కూడా చైతన్యపరిచేలా పదునైన భాషలో పత్రిక రావడమే వారి ఆగ్రహానికి కారణం. ప్రజాశక్తి ప్రభుత్వ నిర్బంధానికి గురైన తర్వాత మళ్లీ సాధారణ పరిస్థితులు ఏర్పడి పత్రికను పునరుద్ధరించినా ఆ పేరుతో గాక విశాలాంధ్ర పేరుతో వచ్చింది. మళ్లీ రాజకీయావసరాల రీత్యా 1968 నుంచి దాదాపు పదమూడేళ్లపాటు ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు.

ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఇఎంఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలిప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య.. కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటిపేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పునఃప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ శత జయంతి ఉత్స వాలు వచ్చా యి. అ పైన సిపిఎం జాతీ య మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

కొత్త యంత్రం.. నూతన భవనం

అప్పటికే తెలుగు దినపత్రికల్లో కొత్త పోకడలు ఊపందుకున్నాయి. ఆంధ్రప్రభ స్థానంలో ఈనాడు అగ్రశ్రేణి దినపత్రికగా అవతరించింది. జర్నలిజంలో కొత్త ధోరణులు తీసుకొచ్చింది. పార్టీ సంబంధమైన వార్తలను కూడా ప్రజాశక్తిని మరపించేలా ఇవ్వాలన్నది దాని వ్యూహం. ఆ విధంగా 1982లో మహాసభ సందర్భంగా నాయకుల ఇంటర్వ్యూలు వగైరాలు ఎంతో విస్తృతంగా ఇచ్చింది. వనరులు, నిపుణులు ఎక్కువ. ఇలాంటి తరుణంలో ప్రజాశక్తి పాఠకుల్లో కూడా మరింత కొత్తదనం కావాలనే ఆకాంక్ష పెరిగింది. ఈలోగా ఎన్‌టిఆర్ రంగప్రవేశం, విజయం ఇవన్నీ రాజకీయాలను, మీడియాను అమితంగా ప్రభావితం చేశాయి. ఈ నేపథ్యంలో బెంగాల్‌నుంచి తెచ్చుకున్న పాతమిషన్‌పై పత్రికను ప్రచురించడం ఆచరణ సాధ్యం కాని విషయంగా మారింది. అందుకే ఆఫ్‌సెట్ యంత్రాన్ని తెప్పిం చాలని నిర్ణయమైంది. అప్పటి వరకూ మార్క్సిస్టు కార్యాలయంలో ఒక భాగంగా తీసుకుని నడుస్తున్న ప్రజాశక్తికి నూతన భవనం కూడా అవసర మని భావించారు. అలాంటి సమయంలో ఉద్యమ శ్రేయోభిలాషులైన కాట్ర గడ్డ శ్రీనివాసరావు.. నవరంగ్ టాకీస్ పక్కన ఉన్న విలువైన స్థలాన్ని ప్రజాశక్తికి ఇచ్చేందుకు ముందుకొచ్చారు. 1983 మే 1న, ఆ రోజు మేడే మాత్రమే కాక సుందరయ్య జన్మదినం కూడా. ఆయనకు మహాభిమాని, సన్నిహితుడు అయిన శ్రీనివాసరావు ఆ రోజునే భవనాన్ని అంకితం చేయాలని నిర్ణయించారు. సీనియర్ నాయకులైన బిటి రణదివే వచ్చి భవన ప్రారంభోత్సవంతో పాటు ప్రధానోపన్యాసం చేశారు. ఆఫ్‌సెట్‌లో అందంగా ముద్రించిన పత్రికను చూసి పాఠకులు ఎంతగానో మెచ్చుకున్నారు. అప్పటినుంచి సాంకేతికంగానూ పత్రికలో నూతన ప్రయోగాలు మొదలయ్యాయి. మిగిలిన వారికున్న హంగులు లేకున్నా పత్రికలోని యువ మిత్రులు ప్రయోగశీలతతో దాన్ని విభిన్నంగా తేవడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నించారు. ఇతర ప్రముఖ పత్రికలవారు కూడా హర్షిస్తూ వచ్చారు. పార్టీ పత్రికే అయినా ప్రజాశక్తి భిన్నంగా ఉంటుందనే వాదన బలపడింది.

ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఊపిరి

ఇంతలో నాదేండ్ల వెన్నుపోటుతో ఎన్‌టిఆర్ ప్రభుత్వం కూలిపోయింది. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఉద్యమం మొదలైంది. ప్రజాశక్తి ఆ ఘట్టంలో ఒక ముఖ్య భాగస్వామి అయింది. ప్రజాస్వామ్య ఉద్యమం విజయవాడ నుంచి ప్రారంభమైన రోజునే ప్రత్యేక సంచిక విడుదల చేయడంతో ప్రతివారి చేతిలోనూ అదే కనిపించింది. అప్పటినుంచి నెలరోజుల పాటు మోటూరు హనుమంతరావు.. ప్రతీరోజూ ఇదే విషయమై సంపాదకీయాలు రాశారు. దానికితోడు కదం తొక్కించే శీర్షికలు, నాదేండ్ల మంత్రివర్గాన్ని విస్తరించినప్పుడు 'కీలుబొమ్మ మంత్రివర్గంలో తోలుబొమ్మలు' అని పెట్టిన హెడ్డింగ్ ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే ఆ నెలరోజులూ ప్రజాశక్తి ప్రజాస్వామ్య ఉద్యమాభిమానుల ఆదరణకు పాత్రమైంది. ఎన్‌టిఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా ప్రతిష్టించిన తరుణంలో అన్నిటికన్నా ముందు ప్రజాశక్తి మార్కెట్లో విడుదలై సంచలనం సృష్టించింది. ముఖ్యమైన పరీక్షా ఫలితాలు వంటివి కూడా పోటీపడి విడుదల చేయడానికి కృషి పెరిగింది. వివిధ ప్రాంతాల్లో ఉత్సాహవంతులైన కార్యకర్తలు విలేకరులుగా వార్తలు పంపించడంతో కవరేజి కూడా మెరుగైంది.

ప్రత్యేకతలు - ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్యదినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రికస్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్దఫోటో హిందూ తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్టు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్‌ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి. ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జతచేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయనైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేష కృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతలలో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు సంపాదకీయం దానికి పెద్దపెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితబావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలతో దీటుగా అది ముందుకు సాగింది. 1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫోటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పని చేస్తూ వచ్చింది. దానితో పాటు (మిగతా 3లో)

పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యాన్ని పంచిపెట్టింది. 1988 డిసెంబర్‌లో వంగవీటి మోహనరంగా హత్యానంతరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయమనంతో సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది.

1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంతో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ సహ సంపాదకునిగా ఉన్న ఎన్ రామ్ బోఫోర్సు కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి సాయంత్రం మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

మరో మలుపు

1990 ప్రజాశక్తిలో మరోమలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే వివిధ దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశపెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకున్నది. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకు కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరిగైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.

1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి (మిగతా. 3లో)

కుంటుపడిన పారిశ్రామికాభివృద్ధి

- మూతపడిన జ్యూట్, చక్కెర పరిశ్రమలు
- గ్రోత్ సెంటర్‌లో పరిశ్రమల స్థాపనకు ముందుకు రాని పారిశ్రామికవేత్తలు

బొబ్బిలి గ్రోత్ సెంటర్

ప్రజాశక్తి-బొబ్బిలి

బొబ్బిలిని పారిశ్రామికంగా అభివద్ధి చేసేందుకు 1995లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 1150 ఎకరాల భూమిని సేకరించారు. పారిశ్రామికంగా అభివద్ధి జరిగి పరిశ్రమలు ఏర్పాటు చేస్తే తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ఆశించి మెట్టవలస, ఎం.బూర్జవలస, ఎం.పనుకువలస, గున్నతోటవలస, గొర్లె సీతారాంపురం, నారాయణప్పవలస గ్రామాలకు చెందిన రైతులు తక్కువ ధరకు భూములను ఇచ్చారు. రైతులు నుంచి సేకరించిన 1150 ఎకరాల భూమిలో 302 పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినప్పటికి 192 పరిశ్రమలు ఏర్పాటు చేసినట్లు అధికార గణాంకాలు చెపుతున్నాయి. వాస్తవంగా 20 పరిశ్రమలకు మించి నడవడం లేదు. గ్రోత్ సెంటర్‌లో బెర్రీ, హిరా, అరోరా, సిరి, ఎండిఎ, విక్టోరియా, సహారా ఫెర్రో పరిశ్రమలతో పాటు మరో నాలుగు పరిశ్రమలు మాత్రమే నడుస్తూ 1200మంది వరకు ఉపాధి కల్పిస్తున్నాయి. మిగిలిన పరిశ్రమలు నడిచే స్థితిలో లేవు. పరిశ్రమలు రాకపోవడంతో ఇంజినీరింగ్ వర్క్ షావ్రుల కోసం నిర్మించిన షెడ్‌లను అద్దెకు ఇచ్చేందుకు టు లెట్ బోర్డులు పెడుతున్నారు. గ్రోత్ సెంటర్‌కు నూతన పరిశ్రమలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, నిరుద్యోగ యువత కోరుతున్నారు.

బొబ్బిలి ప్రాంతం పారిశ్రామికంగా పూర్తిగా వెనుకబడింది. ఉన్న పరిశ్రమలు మూతపడగా, గ్రోత్ సెంటర్‌లో నూతన పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం లేదు. ఇప్పటికే జ్యూట్, చక్కెర పరిశ్రమలు మూత పడడంతో కార్మికులు రోడ్డున పడ్డారు. బొబ్బిలిని పారిశ్రామికంగా అభివద్ధి చేస్తామని పాలకులు హామీలు ఇస్తున్నా ఆచరణలో అమలు కకపోవడంతో పారిశ్రామిక అభివృద్ధి నత్తనడకన ఉంది. బొబ్బిలిని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలని ప్రజలు, నిరుద్యోగ యువత కోరుతున్నారు.

గ్రోత్‌సెంటర్‌లో పరిశ్రమ వద్ద అద్దె బోర్డు

మూతపడిన జ్యూట్, చక్కెర పరిశ్రమలు

బొబ్బిలి ప్రాంత ప్రజలకు ఉపాది కల్పించే జ్యూట్, చక్కెర పరిశ్రమలు మూత పడడంతో సుమారు 5వేల మంది కార్మికులు జీవనాధారం కోల్పోయారు. శ్రీలక్ష్మి శ్రీనివాస జ్యూట్ మిల్లులో 3వేల మంది కార్మికులు, నవ్య జ్యూట్ మిల్లులో 300 మంది, జ్యోతి జ్యూట్ మిల్లులో 300మంది కార్మికులు పని చేసి జీవనోపాధి పొందే వారు. ఈ మూడు జ్యూట్ మిల్లులూ మూత పడడంతో ఆయా కార్మికులంతా రోడ్డున పడ్డారు. పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలం లచ్చయ్యపేట ఎన్‌సిఎస్ చక్కెర పరిశ్రమలో 600మంది వరకు పని చేసుకొని జీవనం సాగించే వారు. ప్రభుత్వం అవలంభించిన విధానాలు కారణంగా చక్కెర పరిశ్రమ మూత పడడంతో ఆయా కార్మికులు రోడ్డును పడ్డారు. మూత పడిన జ్యూట్, చక్కెర పరిశ్రమలను తెరిపించాలని కార్మికులు, ప్రజలు కోరుతున్నారు.

పరిశ్రమల మూతతో వ్యవసాయ రంగం కుదేలు

జ్యూట్, చక్కెర పరిశ్రమలు మూత పడడంతో వ్యవసాయ రంగం ఈ ప్రాంతంలో కుదేలైంది. జ్యూట్ పరిశ్రమలకు గోగునార సరఫరా చేసేందుకు రైతులు గోగు పంట సాగు చేసే వారు. జ్యూట్ పరిశ్రమలు మూత పడడంతో రైతులు గోగు సాగుకు దూరమయ్యారు. చక్కెర పరిశ్రమ మూతతో చెరకు సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపడం లేదు. పరిశ్రమలు మూతతో వాణిజ్య పంటల సాగు కుదేలు అయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మూతపడిన ఎన్‌సిఎస్ చక్కెర పరిశ్రమ

అక్షర యజ్ఞంలో మరో అడుగు

(2వ పేజీ తరువాయి)

ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. సుందరయ్య రాజికీయాలతో పాటు సాంకేతిక అభివృద్ధి గురించి తనతో తరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్లు అనిపిస్తోందని రామ్ కరతాళధ్వనుల మధ్య అన్నారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు. తర్వాతకాలంలో పత్రిక అభివృద్ధి వేగం పుంజుకుంది. 1991లో సోవియట్ విచ్ఛిన్నం, 1992లో బాబ్రీ మసీదు విధ్వంసం వంటి సందర్భాల్లో ప్రజాశక్తి నిర్వహించిన పాత్ర దాన్ని ప్రగతిశీల లౌకిక శక్తులకు మరింత దగ్గర చేసింది.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్షపత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది.

కొత్త పుంతలు

ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి. 1997లో విశాఖ ఎడిషన్ రాష్ట్రంలో మూడో ఎడిషన్‌గా అవతరించింది. ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, ఒంగోలు, శ్రీకాకుళం ఎడిషన్లు వచ్చాయి. ఇంతేకాక వందల సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్ సెంటర్లు ఏర్పడ్డాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన థృక్పథం ఇవన్నీ కలిసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ట, ప్రజాదరణ పెరిగాయి. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తి కొనసాగుతోంది. తెలంగాణలో 2015 మార్చి 21 'నవ తెలంగాణా' పత్రికగా రూపాంతరం చెందింది. 2005 తరువాత రాష్ట్రంలోని వివిధ టాబ్లాయిడ్లు రంగుల్లోకి వచ్చాయి. మెయిన్ 8 నుంచి 10 పేజీలకు, 12 పేజీలకు పెరిగింది. పాఠకులను ఆకట్టుకోవడానికి 'జీవన' శీర్షికతో నాలుగు పేజీలు వచ్చాయి. ఇలా అందుబాటులో ఉన్న నూతన టెక్నాలజీని వాడుకొని ప్రజాశక్తి ముందుకుపోతోంది. పత్రిక అభిమానులు, శ్రేయోభిలాషులు ఉద్యమ బాధ్యతను ప్రత్యేక కాంపెయిన్లతో దాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తూనే ఉన్నారు. అయితే ఇంతలోవచ్చిన కరోనా మహమ్మారి అనేక రంగాలపై తీవ్రప్రభావం చూపుతోంది. ప్రజాశక్తిపై కూడా ఆ ప్రభావం తీవ్రంగా పడింది. ఫలితంగా ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తాత్కాలికంగా పేజీలను తగ్గించుకోవాల్సి వచ్చింది. జిల్లా వార్తలకు మెయిన్‌లో రెండు పేజీలు కేటాయించింది. ఉన్న పరిమితులతోనే నైపుణ్యం, సామర్థ్యం పెంచుకోవడానికి కృషి చేస్తూ ప్రజాశక్తి ప్రస్థానం సాగిస్తోంది. ప్రత్యామ్నాయ ప్రజా జర్నలిజానికి ప్రతీకగా వెలుగొందుతోంది. ప్రతీ అక్షరం ప్రజల పక్షం అని చాటుతోంది. ●

చారిత్రక బొబ్బిలి కోట

బొబ్బిలి పేరు వినగానే పౌరుషం గుర్తుకొస్తుంది. 1857నాటి చారిత్రాత్మక బొబ్బిలి యుద్ధం నాటి నుంచి ఈ నానుడి ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. 1891లో అప్పటి పాలకుడు రాజా వెంకటశ్వేత చలపతిరంగారావు అమరవీరులకు నివాళిగా నిర్మించిన యుద్ధస్తంభం నేటికీ ఆకట్టుకుంటోంది. 1652లో రాజాంను రాజధానిగా చేసుకుని పద్మనాయక వెలమరాజు రావు పెదరాయుడు బొబ్బిలి రాజ్యాన్ని స్థాపించాడు. ఆరోతరం వాడైన రాజాగోపాలకృష్ణ రంగారావు పాలనలో బొబ్బిలియుద్ధం జరిగింది. ఆ సందర్భంగా ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్ యార్డుకు వెనుకభాగంలో ఉన్న భైరవసాగరాన్ని ఆనుకుని నిర్మించిన కోట నేలమట్టమైంది. కొంతకాలం తర్వాత రాజా ఆర్‌విజికె రంగారావు నేతృత్వంలో బొబ్బిలి నడిబొడ్డున కోటను సర్వాంగసుందరంగా నిర్మించారు. రాయడప్ప రంగారావు హయాంలో చక్కటి కళానైపుణ్యంతో ప్రసిద్ధిపొందిన వేణుగోపాలస్వామి గుడి, ఎదురుగా కల్యాణమంపడం కట్టించారు. పట్టణానికి దక్షిణదిశగా సువిశాల ప్రదేశంలో చక్కటి రాజమందిరాన్ని (అతిథిగృహం) నిర్మించారు. ఇందులో సినిమాల చిత్రీకరణ జరుగుతోంది. కోటలో ఏర్పాటుచేసిన కాంస్య విగ్రహాలు, తాండ్రపాపారాయుని విగ్రహం రాజుల చరిత్రను గుర్తు చేస్తుంటాయి. ఈ సంస్థానానికి చెందిన కొన్ని కళాఖండాలను కోటలో ఇప్పటికీ భద్రపరిచారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన వీణ పుట్టింది ఇక్కడికి సమీపంలోని గొల్లపల్లిలోనే. దేశవిదేశాల్లో గొప్పగిరాకీ ఉన్న వీణల తయారీని స్థానిక రాజులు అప్పటిలో బాగా ప్రోత్సహించారు.

– ప్రజాశక్తి, బొబ్బిలి

లక్షల్లో ఆదాయం... అయినా నిర్లక్ష్యం

- కనీస నీడ సదుపాయమూ కరువే
- రామభద్రపురం కూరగాయల మార్కెట్ దుస్థితి

ఎండలోనే కూరగాయలు విక్రయిస్తున్న రైతులు

ప్రజాశక్తి - రామభద్రపురం

రామభద్రపురం... ఈ పేరు వింటే తాజా కూరగాయలు నోరూరిస్తాయి. అంతర్జాతీయ మార్కెట్‌గా పేరొందిన ఇక్కడకు తెల్లవారు జాము నుంచే రాష్ట్రంలోని పలు జిల్లాలు, ఒడిషా, ఛతీష్‌గఢ్ వంటి ఇతర రాష్ట్రాల వర్తకులతో బిజీగా ఉంటుంది. ఈ మార్కెట్‌కు ఈ మండలంతో పాటు బాడంగి, బొబ్బిలి, తెర్లాం, మెరకముడిదాం, దత్తి రాజేరు మండలాల నుంచి రైతులు వివిధ రకాల కూరగాయ ఉత్పత్తులు అమ్మకాలకు తెస్తారు. ముఖ్యంగా తాజా కూరగాయల కోసం వ్యాపారులు వస్తుంటారు. బీర, చిక్కుడు, బెండ, దొండ, వంగ, ఆనప, కేరట్, బీట్ రూట్, సొరకాయ, గోరు చిక్కుడు, దోస, ములంకాడలు, టమాటా, పచ్చి మిర్చి వంటి కూరగాయలతో పాటు ఆకు కూరలైన తోట, బచ్చలి, గోంగూర, పాలకూర, పుదీనా, కొత్తిమీర వంటి వాటిని ఈ ప్రాంత రైతులు పండిస్తారు. వీటికి ఆయా సీజన్‌లో గిరాకీ ఉంటుంది. సాధారణ కాలంలో కూడా ఈ మార్కెట్ సందడిగానే ఉంటుంది. అయితే ఆరుగాలం శ్రమించి పంటలు పండించే రైతన్నకు దళారీల బెడద తప్పడం లేదు. ఇక్కడ దళారీల హవా కొనసాగుతూ వారి ఇష్టానుసారం ధర నిర్ణయం జరుగుతుంది. మార్కెట్లో కనీస సౌకర్యాలు మృగ్యంగా ఉన్నాయి. ఎండ, వానా కాలాల్లో తలదాచుకోవడానికి కూడా సౌకర్యాలు లేవు. ఏటా ఆసీల్ల రూపంలో లక్షల్లో ఆదాయం సమకూరుతున్నా పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదు. వ్యర్థాలు ఎక్కడి వక్కడే పడేయడంతో దుర్గంధం వ్యాప్తి చెంది వివిధ రకాల వ్యాధులకు గురవుతున్నారు. కనీస మద్దతు ధర రాని రోజుల్లో సరకు నిల్వ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజ్, గిడ్డంగుల సదుపాయం లేకపోవడంతో నష్టాలకు పంటలు విక్రయించి కొనే పరిస్థితి ఉంటుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వీట్ కార్న్ పండించే రైతుకు చేదే మిగులుతోందని అంటున్నారు. ఒక మొక్కజొన్న పొత్తు విశాఖ బీచ్ రోడ్డులో 10 నుంచి 15 రూపాయలు పలకగా ఇక్కడ కేవలం 3 నుంచి 4 రూపాయలకే విక్రయాలు జరగడం విశేషం. మార్కెట్లో కనీస వసతులు కల్పించి, కోల్డ్ స్టోరేజ్, గిడ్డంగుల నిర్మాణాలను చేపట్టాలని, దళారీ వ్యవస్థను దూరం చేసి రైతులకు గిట్టుబాటు ధర వచ్చే ఏర్పాట్లు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
గ్రామ సచివాలయం
పణుకువలస, తెర్లాం మండలం, విజయనగరం జిల్లా

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
శ్రీ R.V.S.K.K. రంగారావు (బేబినాయన) గారు
MLA, బొబ్బిలి
రౌతు రామమూర్తి నాయుడు
24వ వార్డు మాజీ కౌన్సిలర్, బొబ్బిలి, పింఛనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మరియు జిల్లా అధ్యక్షులు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
సర్పంచ్ ప్రతినిధులు:
లోలుగు పోలారావు, ఉపసర్పంచ్
చల్ల విశ్వనాథం, చల్ల భుజంగరావు, మజ్జి విజయలక్ష్మి మరియు వార్డు సభ్యులు
చల్ల భుజంగరావు
మండల టీడీపీ నాయకులు, రేగిడి ఆమదాలవలస మండలం
చల్ల శోభారాణి
సర్పంచ్, ఉంగరాడ గ్రామ పంచాయతీ

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
కెల్ల పద్మావతి
సర్పంచ్, కందిశ
కెల్ల చిట్టమ్మడు
ఎంపిటిసి, కందిశ
కెల్ల మన్మధరావు, సర్పంచ్,
ఎంపిటిసి ప్రతినిధి, రేగిడి ఆమదాలవలస మండలం.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో... ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు వెళ్తున్న "ప్రజాశక్తి"కి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జామి మురళి
రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, వంగర మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో... అభ్యుదయ భావాలతో సమాజ మార్పే లక్ష్యంగా, ప్రజల పక్షపాతిగా, ప్రత్యామ్నాయ పత్రికగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జి.మునిస్వామి
అధ్యక్షులు
జి.శంకరరావు
సెక్రటరీ
యుటిఎఫ్ మండల శాఖ - తెర్లాం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
జి.పైడితల్లి, ఎఇ,
గృహనిర్మాణ శాఖ, వంగర మండలం, విజయనగరం జిల్లా

అత్యున్నత లక్ష్యాలు... ఉన్నత విలువలు అంకితభావంతో... విపత్కర పరిస్థితులను అధిగమించి... ప్రజాశక్తి అభివృద్ధికి కృషి చేస్తున్న పాత్రికేయులకు, సిబ్బందికి
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రేయోభిలాషి
బొబ్బిలి

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
RC. No. 22/429/E2-4/2005-06
తాండ్రపాపరాయ జూనియర్ కాలేజి
మహారాజుపేట, బొబ్బిలి, సెల్: 9440540168, 9440852444
అడ్మిషన్లు జరుగుచున్నవి
హాస్టల్ వసతి కలదు
బస్‌పాస్ సౌకర్యం కలదు
గ్రూపులు : M.P.C., Bi.P.C., C.E.C., H.E.C

కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
శ్రేయోభిలాషి
బొబ్బిలి

సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత

బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన

కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించామని, దశల వారీగా పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక సంచికకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. విశేషాలు ఆయన మాటల్లోనే..

ప్రజాశక్తి-బొబ్బిలి

నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) అన్నారు. నియోజకవర్గంలో ప్రజలు, రైతులు, కార్మికులు, అసంఘటిత రంగ

నియోజకవర్గంలో రోడ్లు, తాగునీరు, కాలువలు నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తాం. పట్టణంలో ఇరుకు రోడ్లతో ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే జంక్షన్ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు విగ్రహం జంక్షన్ నుంచి బజారు, మేదరబంద జంక్షన్ మీదుగా దాడితల్లి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపడతాం. పూల్‌బాగ్ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. రాజ్‌మహల్, గొల్లపల్లి దాడితల్లి కాలనీ, ఇందిరమ్మ కాలనీ, సాయిశార్వాణి, సాహితీ నగర్, నాయుడు కాలనీ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటాం.

పెద్దగెడ్డ ప్రాజెక్టు నీరు రామభద్రపురం, బాడంగి మండలాలకు అందించేందుకు, విఆర్ఎస్ అదనపు ఆయకట్టు పూర్తి చేసేందుకు, పారాది ఆనకట్టు బాగు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. కాలువలలో పూడికలు పేరుకుపోవడంతో రైతులకు సక్రమంగా సాగునీరు అందడం లేదు. ఈ పూడికలు తీసి, సాగు భూములకు శివారు వరకు సాగునీరు అందిస్తాం. శివడవలస, లోచర్ల వద్ద తోటపల్లి కాలువపై లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తాం.

తాగునీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి చలించిపోయాను. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందిస్తాం. మున్సిపాలిటీకి సీతానగరం సువర్ణముఖి నది నుంచి పైపులైన్ పనులు పూర్తి చేస్తాం.

పారాది వంతెన నిర్మాణానికి టిడిపి ప్రభుత్వం హయాంలో నిధులు మంజూరైనా వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యంతో పనులు ప్రారంభం కాలేదు. వంతెన కుంగడంతో వాహనాలు రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ వంతెన పనులు చేపట్టి పూర్తి చేస్తాం. భోజరాజపురం వద్ద నిర్మిస్తున్న వంతెన నిర్మాణాన్ని వీలైనంత తొందరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. బాడంగి-బొబ్బిలి మండలాలను అనుసంధానం చేసే గొల్లాది వద్ద వేగవతి నదిపై వంతెన నిర్మాణానికి ప్రజలకు హామీ ఇచ్చాం. అది నా కల. ఈ వంతెనకు ప్రతిపాదనలు చేసి నిధులు మంజూరయ్యేలా చూస్తాం. ఇంకా నియోజకవర్గంలో పేరుకుపోయి ఉన్న అనేక సమస్యలకు పరిష్కారం చూపుతాం.

అక్షర సత్యాలతో...
అభ్యుదయ భావాలతో
సమాజ మార్పే లక్ష్యంగా,
అనునిత్యం ప్రజల పక్షపాతిగా,
ప్రత్యామ్నాయ పత్రికగా
ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వంగపండు కృష్ణమూర్తి నాయుడు
మాజీ సర్పంచ్, గొబ్యాం,
టిడిపి నాయకులు, దత్తిరాజేరు మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
PRAJASAKTI 44 ANNIVERSARY 1981-2024
మార్పిన తిరుపతిరావు
ఉప సర్పంచ్, వి.కృష్ణాపురం, దత్తిరాజేరు మండలం

ప్రజాశక్తి
44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
PRAJASAKTI 44 ANNIVERSARY 1981-2024
కార్మికులు, కర్షకులు,
శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం
నిరంతరం అక్షర సమరం చేస్తున్న
ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం
సందర్భంగా ఇవియే
శుభాకాంక్షలు
చప్ప చంద్రశేఖర్
టిడిపి మండల పరిశీలకులు
చుక్కపేట గ్రామం, దత్తిరాజేరు మండలం

ఉత్తమ విద్యాబోధన అత్యుత్తమ క్రమశిక్షణ
న్యూటన్ పబ్లిక్ స్కూల్
కోమటిపల్లి, దత్తిరాజేరు మండలం
EDU COMP SMART CLASS
ప్రజాశ్రేయస్సు కోసం నిరంతరం తపిస్తూ
అక్షర ఆయుధాలతో ప్రజాసమస్యలపై పోరాడుతున్న
ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
మేకాపు శ్రీహరినాయుడు
కరస్పాండెంట్ (డి.ఓ. శ్రీరామ్ చిట్స్)
విజయనగరం
నర్సరీ నుండి
7వ తరగతి వరకు
(ఇంగ్లీషు మీడియం)
బడే ప్రసాదరావు
ప్రిన్సిపాల్,న్యూటన్ పబ్లిక్ స్కూల్
కోమటిపల్లి, దత్తిరాజేరు మండలం

అత్యున్నత లక్ష్యాలు...
ఉన్నత విలువలు అంకితభావంతో...
విపత్కర పరిస్థితులను అధిగమించి...
ప్రజాశక్తి అభివృద్ధికి కృషి చేస్తున్న
పాత్రికేయులకు, సిబ్బందికి
ప్రజాశక్తి
44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
PRAJASAKTI 44 ANNIVERSARY 1981-2024
"అతి తక్కువ ఫీజులతోనే కార్పొరేట్ విద్యను అందిస్తున్న ఏకైక సంస్థ"
అభ్యుదయ
విద్యాసంస్థలు
తల్లికి వందనం వర్తించును
ఫోన్ : 9440343717, 9642929269, బొబ్బిలి

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల
అభ్యున్నతి కోసం అక్షర సమరం చేస్తున్న
ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి
44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
జె.సి.రాజు H.M
M.A;M.A;M.Ed;B.L.I.Sc.M.Phil;
ఛైర్మన్ : కారుణ్య ఫౌండేషన్,
ఎపిటిఎఫ్ అకాడమిక్ రాష్ట్ర కన్వీనర్,
జిల్లా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్, విజయనగరం
ప్రధాన కార్యదర్శి : రోటరీ క్లబ్, బొబ్బిలి
కారుణ్య ఫౌండేషన్
బొబ్బిలి,
ఫోన్ : 9440762154

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అత్యున్నత లక్ష్యాలు... ఉన్నత విలువలు అంకితభావంతో...
విపత్కర పరిస్థితులను అధిగమించి...
ప్రజాశక్తి అభివృద్ధికి కృషి చేస్తున్న పాత్రికేయులకు,
సిబ్బందికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
AP SPECIAL ENFORCEMENT BUREAU
44 TH ANNIVERSARY CELEBRATIONS
స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో
(ఎక్సైజ్ శాఖ) - బొబ్బిలి

బాబోయ్... గ్రోత్ సెంటర్ రోడ్లు

- అడుగడుగునా గోతులమయం
- వాహనదారులకు ఇబ్బందులు

ప్రజాశక్తి-బొబ్బిలి

పారిశ్రామికంగా అభివృద్ధి చెందాల్సిన గ్రోత్ సెంటర్ రహదారులను చూస్తే బొబ్బిలి గ్రోత్ సెంటర్ గ్రోత్ ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చును. గ్రోత్ సెంటర్లో రహదారులు గోతులమయంగా మారడంతో కార్మికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీస సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో గ్రోత్ సెంటర్ పారిశ్రామిక అభివృద్ధికి దూరంగా ఉంటుంది. కనీస సౌకర్యాలు లేకపోవడంతో పరిశ్రమలు స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం లేదు.

చెరువులను తలపిస్తున్న రోడ్లు

గ్రోత్ సెంటర్ రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. గ్రోత్ సెంటర్ రోడ్లన్నీ గోతులమయంగా మారాయి. రోడ్లపై పెద్దపెద్ద గొయ్యిలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. రెండో విడత లేఅవుట్లో పెద్ద పరిశ్రమలైన బెర్రీ, హిరా, అరోరా, సిరి, సహారా, యోన ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలతో పాటు హెరిటేజ్ మిల్క్ డెయిరీ ఉంది. ఆయా పరిశ్రమలకు రోజుకు వందల సంఖ్యలో లారీలు రాకపోకలు సాగిస్తున్నాయి. రోడ్లు గోతులమయంగా ఉండడంతో వాహనాలు తరుచూ మరమ్మతులకు గురవుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలకు ముడిసరుకు తేవాలన్న, పరిశ్రమల్లో ఉత్పత్తయ్యే సరుకు తీసుకెళ్లలంటే నరకం చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి రోడ్లు బాగు చేయాలని పారిశ్రామిక వేత్తలు, వాహనదారులు,కార్మికులు కోరుచున్నారు.

గ్రోత్‌సెంటర్ రహదారులపై ఏర్పడిన గోతుల్లో చేరిన నీరు

డ్యూటీలకు వెళ్లేందుకు నరకం చూస్తున్న కార్మికులు, ఉద్యోగులు

గ్రోత్ సెంటర్ పరిశ్రమలకు డ్యూటీలకు వెళ్లాలంటే కార్మికులు, ఉద్యోగులు నరకం చూస్తున్నారు. వర్షాలు కురవడంతో గోతుల్లో వరదనీరు చేరడంతో కార్మికులు, ఉద్యోగులు గోతుల్లో పడిపోయి ప్రమాదాలకు గురవుతున్నారు. గోతుల రోడ్డుతో ప్రతిరోజు నరకమే అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కార్మికులు వాపోతున్నారు. రోడ్లన్నీ గోతులమయంగా ఉండడంతో వాహనదారులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కోట్లలో ఆదాయం... సౌకర్యాలు శూన్యం

గ్రోత్ సెంటర్ లో ఉన్న పరిశ్రమల నుంచి ప్రభుత్వానికి ఆదాయం కోట్లలో వస్తున్నప్పటికీ సౌకర్యాలు ఎక్కడా కానరావడం లేదు. గ్రోత్ సెంటర్లో రోడ్లు, సెంటర్ లైటింగ్ నిర్వహణ బాధ్యత అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని పారిశ్రామిక వేత్తలు వాపోతున్నారు. ప్రతి ఏటా రూ. కోట్లలో వివిధ పన్నులు రూపంలో చెల్లిస్తున్నా కనీస సౌకర్యాలు కల్పించకపోవడం అన్యాయమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి రోడ్లు, సెంటర్ లైటింగ్ నిర్వహణ చూడాలని పారిశ్రామిక వేత్తలు కోరుతున్నారు.

పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు రాని పారిశ్రామికవేత్తలు

గ్రోత్ సెంటర్లో మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం లేదు. రోడ్లు, కాలువలు, వీధి దీపాలు వంటి సౌకర్యాలు లేకపోవడంతో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం లేదు. బికె స్టీల్స్, స్టీల్ ఎక్స్చేంజ్, మొయిలీ ఫెర్రో పరిశ్రమలకు గ్రోత్ సెంటర్లో భూములు కేటాయించినప్పటికీ రవాణా మార్గం సక్రమంగా లేకపోవడంతో పరిశ్రమలు స్థాపించేందుకు ఆసక్తి చూపకుండా వెనుదిరిగారు. స్టీల్ ఎక్చేంజ్ పరిశ్రమ భూములు కోర్టులో ఉండగా బికె స్టీల్, మొయిలీ ఫెర్రో పరిశ్రమ యాజమాన్యాలు ఆయా భూములను ఎపిఐఐసికు అప్పగించేశారు. ప్రభుత్వం స్పందించి గ్రోత్ సెంటర్‌లో మౌలిక సౌకర్యాలు కల్పించి పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు, కార్మికులు కోరుతున్నారు.

తెర్లాం.. అభివృద్ధికి దూరం

తెర్లాం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో రహదారులు, మరి కొన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య, ఇంకొన్ని గ్రామాల్లో అపారిశుద్ధ్యం విలయతాండవం చేస్తోంది. ప్రభుత్వాలు మారిన ఆయా గ్రామాల పరిస్థితి మారడం లేదు. వీధుల్లో సీసీ రోడ్లు లేక వర్షాకాలం బురదతో అవస్థలు పడాల్సి వస్తుందని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు వాపోతున్నారు.

ప్రజాశక్తి - తెర్లాం

మండలంలోని పెరుమాలి ఎస్‌సి కాలనీ గత 30 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదు. ఎన్నికల ముందు మాత్రం కాలనీ అభివృద్ధి చేస్తామని చెప్పి ఎన్నికలైన తరువాత ఎవరూ అటుగా కనిపించడం లేదని కాలనీ వాసులు మండిపడుతున్నారు. చివరికి పంచాయతీ ప్రతినిధులు కూడా బిసి కాలనీ అభివృద్ధికే నిధులు వెచ్చిస్తున్నారు తప్ప ఎస్‌సి కాలనీకు వెచ్చించడం లేదన్న వాదన వినిపిస్తుంది. దీంతో అభివృద్ధికి నోచుకోక వర్షాలు పడితే విష జ్వరాల బారిన పడుతున్నారు. సరైన కాలువలు, రోడ్లు లేక ఎక్కడకక్కడ గుంతల్లో నీరు నిల్వ ఉండి దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. పంచాయతీ అధికారులు కనీసం శానిటేషన్ కూడా చేయడం లేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చును.

ఆదేశాలున్నా పనులు సున్నా..

గత ప్రభుత్వంలో గడపగడపకి కార్యక్రమంలో అప్పటి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నప్పలనాయుడు ఎస్‌సి కాలనీలో పలు అభివృద్ధి పనులకు రూ.20 లక్షలు మంజూరు చేశారు. కానీ కొంత మంది ఎస్‌సి కాలనీ కంటే బిసి కాలనీలో కూడా సమస్యలున్నాయి కదా అక్కడ చెద్దామని, లేదు ఇక్కడ చెద్దామని ఒకరికి ఒకరు గొడవలు పడి నిధులు మంజూరు కాకుండా అడ్డుపడ్డారు. ఈ తంతు జరుగుతుండగానే ఎన్నికలు వచ్చేశాయి. దీంతో నిధులు నిలిచిపోయాయి. ఎన్నికల సమయంలో మళ్లీ నాయకులు వచ్చి అభివృద్ధి చేస్తామని పోటీ పడ్డారు. ఇప్పుడు గెలిచిన తరువాత ఎవరూ అభివృద్ధి పట్టించుకోలేదు.

సిసి రోడ్లు, కాలువలకు నోచని వీధులు

పట్టి పీడిస్తున్న తాగునీటి సమస్య

పెరుమాలి గ్రామాన్ని తాగునీటి సమస్య పట్టిపీడిస్తోంది. గత టిడిపి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన సుజయ్ కృష్ణ రంగారావు కూడా తాగునీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా తరువాత పట్టించుకోలేదు. అనంతరం వైసిపి ప్రభుత్వం వచ్చింది. మంత్రి బొత్స సత్యనారాయణ దృష్టికి తీసుకొని వెళ్లినా ఫలితం లేకుండా పోయింది. ఇప్పుడు మళ్లీ టిడిపి ప్రభుత్వం వచ్చింది. ఎన్నికల ముందు ప్రస్తుత ఎమ్మెల్యే బేబినాయన కూడా తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సొంత నిధులతోనైనా ఇంటింటికీ కొళాయి వేయిస్తానని మాటిచ్చారు. కానీ ఇంత వరకూ ఆ ఊసే ఎత్తలేదు. ఇక్కడ మూడు అంగన్వాడీ కేంద్రాలనూ తాగునీటి సమస్య వెంటాడుతుంది. ఏపీ మోడల్ స్కూల్ అండ్ కాలేజ్‌లో సుమారు 560 మంది పిల్లలు మండలం నలుమూలల నుండి ఇక్కడికి చదువుకోడానికి వస్తున్నారు. ఇక్కడ కూడా పిల్లలకు తాగునీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఎవరితో చెప్పినా ప్రయోజనం లేకుండా పోతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్‌సి కాలనీకి సంబంధించి మనిషి చనిపోయినా శ్మశానానికి శవాన్ని తీసుకెళ్లడానికి కూడా రోడ్డులేదని వార్డు మెంబరు దూసి గంగమ్మ, బానాల పద్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టి గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

12వ పిఆర్‌సి కమిషన్ వేయాలి

- **రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు రౌతు రామమూర్తి**

ప్రజాశక్తి-బొబ్బిలి

విశ్రాంత ఉద్యోగులకు 12వ పిఆర్‌సి కమిషన్ వేయాలని ప్రభుత్వాన్ని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు రౌతు రామమూర్తి డిమాండ్ చేశారు. 'ప్రజాశక్తి' వార్షికోత్సవం సందర్భంగా ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే....

ప్రభుత్వం 12వ పిఆర్సీ కమిషన్ వేసినప్పటికీ ప్రభుత్వం సహకరించకపోవడంతో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కమిషన్ చైర్మన్ రాజీనామా చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నూతన కమిషన్ వేసి 12వ పిఆర్సీ అమలు చేయాలి. రిటైర్డ్ ఉద్యోగులకు మధ్యంతర భృతి 40శాతం ఇవ్వాలి. రిటైర్డ్ ఉద్యోగులు 11వ పిఆర్సీలో ఎంతో కోల్పోయారు. 11వ పీఆర్సీకు ముందు దహన సంస్కారాలకు ఒక నెల పెన్షన్ ఇస్తే 11వ పీఆర్సీ తర్వాత రూ.25వేలు మాత్రమే ఇస్తున్నారు. కావున పాత పద్ధతిలో పిఆర్‌సి ఇవ్వాలి. అదనపు భత్యం కూడా పాతపద్ధతిలోనే ఇవ్వాలి. 200నెలల కరువు భత్యం బకాయిలు, 11వ పిఆర్సీ బకాయిలు ఇవ్వాలి. అన్ని రకాల బకాయిలు ఒకేసారి రూ.2లక్షలకు పైగా ఉన్నాయని, తక్షణమే ఇవ్వాలి. హెల్త్ కార్డులను కార్పొరేట్ ఆసుపత్రుల్లో అనుమతి ఇవ్వడం లేదు. హెల్త్ కార్డుల ద్వారా రూ.5లక్షల వరకు వైద్యం చేసి కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించాలి.రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి పోరాటం చేస్తాం.

బొబ్బిలి వీణకు ఖండాంతర ఖ్యాతి

ప్రజాశక్తి-బొబ్బిలి

మైసూరు టు వైట్‌హౌస్ వయా బొబ్బిలి

వీణ మీటితే సప్తస్వరాలు పలుకుతాయి...కానీ ఈవీణ మీటకుండానే కనువిందు చేస్తుంది. బిల్ కలెక్టర్ నుంచి బిల్‌క్లింటన్ వరకు ఎవరిని సత్కరించుకోవాలన్న చటుక్కున గుర్తొచ్చేది బొబ్బిలి వీణే. వీణ ఓ సంగీత వాయిద్యం... కానీ నేడు వీణ అంటే ఓ అందమైన జ్ఞాపికగా పేరుగాంచింది. అందరి మనస్సులను హత్తుకుంటున్న బొబ్బిలి వీణా నైపుణ్యం అసలెక్కడది. మూడువందల ఏళ్ల కిందట మైసూరు రాజ దర్భారులోని ఈ వీణ...బొబ్బిలి గడ్డపైకి వచ్చింది. బొబ్బిలి చరిత్రలో తనకుంటూ ప్రత్యేక స్థానాన్ని నిలుపుకున్న బొబ్బిలి వీణల కేంద్రం ఖ్యాతి నేడు ఖండాంతరాలను దాటింది.

బొబ్బిలికి అతి సమీపాన గొల్లపల్లిలో గత మూడు శతాబ్ధాలుగా వీణలు తయారు చేస్తున్నారు. పూర్వం బొబ్బిలి సంస్థానాదీశులు మైసూరును సందర్శించిన సమయంలో... అక్కడ రాజ దర్భారులో వీణా కచేరిని తిలకించారు. కళలలకు ప్రాణం పెట్టే బొబ్బిలి రాజులను కచేరిలో వీణా మాదుర్యం కన్నా, ఆ వీణలు తయారు చేసిన వడ్రంగుల నైపుణ్యం ఎంతో ఆకర్షించింది. వెనువెంటనే వాటిని బొబ్బిలిలో తయారు చేయించాలని రజులు సంకల్పించారు. వీణల తయారీలో మెలకువలు నేర్చుకోవాలని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వడ్రంగులను మైసూరు పంపించారు. అలా మైసూరులో మెలకవులు నేర్చుకున్న వడ్రంగులు, వారి వారసులు నేటికీ బొబ్బిలిలో వీణలు తయారు చేస్తున్నారు. సంగీతంలో సరిగమలు పలికించే వీణలతో పాటు అందరి మనస్సులను హత్తుకునే చిన్నచిన్న వీణలను తయారు చేయడం వారి ప్రత్యేకత. ఆ చిన్నచిన్న జ్ఞాపికలే నేడు ప్రపంచ నలుమూలలకు సరఫరా అవుతున్నాయి. బొబ్బిలి చరిత్రను ఖండాంతరాల్లో ప్రాచుర్యం పొందేలా చేస్తున్నాయి.

సవాల్‌తో మొదలైన శిల్ప కల

వీణల తయారీలో మెలకవులు నేర్చుకునేందుకు వెళ్లిన సర్వసిద్ధి కుటుంబీకులకు మైసూర్‌లో ఓ సవాల్ ఎదురైంది. సర్వసిద్ధి అచ్చన్న, చిన్నయ్యలను మైసూరు సంస్థానంలోని వండ్రంగులు హేళన చేస్తూ... మీరు శిల్పాలు చెక్కడం, భవనాలు నిర్మించడమే తప్ప, వీణలు తయారు చేయలేరని అన్నారు. దీన్ని సవాల్‌గా స్వీకరించిన అచ్చన్న, చిన్నయ్యలు వీణలు తయారు చేయడంలో మెలకువలు నేర్చుకుని మైసూరు వీణల నైపుణ్యాన్ని తలదన్నేలా వీణను తయారు చేసి, చూపించారు. అటువంటి సర్వసిద్ధ కుటుంబీకులు వీణల తయారీని ప్రధాన వృత్తిగా నేటికీ కొనసాగిస్తున్నారు.

ఐదు తరాలుగా వీణల తయారీ

సర్వసిద్ధి కటుంబీకులు ఐదు తరాలుగా వీణల తయారీని వృత్తిగా కొనసాగిస్తున్నారు. తొలుత సర్వసిద్ధి అచ్చన్న వీణ తయారు చేసి బొబ్బిలి సంస్థానాదీశులకు అందించగా, అక్కడ నుంచి వారి కుటుంబ సభ్యులే అడపాదడపా వీణలు తయారు చేస్తూ వచ్చారు. సర్వసిద్ధ అప్పలస్వామి వీణలు తయారీని వ్యాపారంగా మలిచాడు. లక్ష్మణస్వామి, ఆయన కుమారుడు అచ్చుతనారాయణ వీణల తయారీ కేంద్రం ఏర్పాటుకు కృషి చేశారు. 1959లో బొబ్బిలి కోటలో శారద వీణల తయారీ సొసైటీ ఏర్పాటు చేశారు. హేండీక్రాఫ్ట్ బోర్డు చైర్మన్ ఢిల్లీ కమలాపతి చటోపాధ్యాయ ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. సర్వసిద్ధ కుటుంబీకులు కోరిక మేరకు ప్రభుత్వం హేండీక్రాఫ్ట్ కేంద్ర భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అప్పటికే గొల్లపల్లిలో కొనుగోలు చేసిన స్థలంలో భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. 2002 ఆగస్టు 28 నుంచి ఆ కేంద్రంలోనే వీణల తయారీ పనులు చేపడుతున్నారు. ప్రస్తుతం సర్వసిద్ధి అచ్చుత్‌నారాయణ వీణ సొసైటీకి అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు.

వీణల తయారీ కేంద్రంలో వేర్వేరు రూపాల్లో ఉన్న వీణలు

వైట్ హౌస్‌కు చేరిన వీణ

2000 సంవత్సరంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్‌క్లింటన్‌కు బొబ్బిలి వీణను అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహుకరించారు. క్లింటన్ బొబ్బిలి వీణను చూసి మురిసిపోయారు. వీణను తయారు చేసిన వెంకటరమణను అమెరికా వైట్‌హౌస్‌కు రావాలని ఆహ్వానించారు. కానీ అనివార్య కారణాల వలన వెంకటరమణ అమెరికా వెళ్ల లేకపోయారు. జ్ఞాపికగా పేరుగాంచిన బొబ్బిలి వీణకు 1980లో జాతీయ అవార్డు లభించింది. సర్వసిద్ధి వీణల తయారీలో ఉత్తమ వృత్తి కళాకారుడుగా అప్పటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి నుంచి జాతీయ అవార్డు అందుకున్నారు. 2019లో విశ్వకర్మ లెజండ్రీ అవార్డు బొబ్బిలి వీణలకు దక్కింది. తరువాత అనేక సార్లు రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డులు కైవసం చేసుకుంది. ఇలా జ్ఞాపికగా ప్రాచుర్యం పొందిన బొబ్బిలి వీణలు దేశ విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఎంతో చరిత్ర కలిగిన బొబ్బిలి వీణకు జియోగ్రాఫికల్ గుర్తింపు లభించడం తెలుగు నేలకు గర్వకారణం.

బొబ్బిలి వీణ ప్రత్యేకం

వీణల్లో చాలా రకాలు ఉన్నాయి. మైసూరు, తంజావూరు వీణలను మూడు కొయ్య ముక్కల కలిపి తయారు చేసేవారు. కేరళ లోని తివేండ్రంలో కూడా వీణలు తయారు చేస్తారు. మైసూరులో నల్లకర్రతో వీణలు తయారు చేస్తే, బొబ్బిలి వీణను ఏకంగా ఒకే చెక్కముక్కతో తయారు చేస్తారు. గతంలో బొబ్బిలి వీణలు పనస, శంపంగి చెక్కలతో తయారు చేసేవారు. కానీ రానురాను శంపంగి చెక్క లభ్యం కాకపోవడంతో ప్రస్తుతం పనస కర్రనే వాడుతున్నారు. ఇది కూడా ప్రస్తుతం అందుబాటులో ఉండడం లేదు.

365 రోజులూ పని

బొబ్బిలి వీణల కేంద్రం ఏడాదిలో 365 రోజులూ పని ఉంటుంది. ప్రస్తుతం వీణలు తయారీలో 40 కుటుంబాలు పాల్గొంటున్నాయి. కేంద్రంలో తయారవుతున్న వీణలను ప్రభుత్వం లేపాక్షి ద్వారా మార్కెటింగ్ చేస్తుంది. వాస్తవానికి వీణలు కేంద్రానికి వస్తున్న ఆర్డర్‌లో 50శాతం మాత్రమే వీణలు తయారు చేయగలుగుతున్నారు. తయారీకి కర్ర కొరత తీవ్రంగా ఉంది. మరోవైపు కళాకారులకు సరైన సదుపాయలు ప్రభుత్వం కల్పించాల్సి ఉంది.

ఎరుకులపాకలుకే 'గౌరు'వం

ఎరుకుల పాకలు... రాజాం-రామభద్రపురం మార్గంలో అంతర్రాష్ట్ర రహదారిని ఆనుకుని ఉన్న ఓ కుగ్రామం. దశాబ్దాల క్రితం వెదురుబుట్టలు అల్లుకుని జీవనం సాగించే ఓ నాలుగు కుటుంబాలు అక్కడికి వలస వచ్చాయి. ప్రస్తుతం 120 కుటుంబాలు అదే వృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నాయి. రైతులకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపయోగపడేలా వెదురుతో వస్తువులు తయారు చేస్తున్నాయి. ప్రపంచీకరణ యుగంగా ప్లాస్టిక్ ముంచెత్తినా, ఆటుపోట్లు ఎదురవుతున్నా నమ్ముకున్న వారు చేతివృత్తిని వదలడం లేదు. అలాంటి ప్రజలకు మూడు దశాబ్దాలుగా వెన్నుదన్నుగా నిలుస్తున్నారు గజరాయునివలస ఎంపిటిసి సభ్యులు పాలవలస గౌరు.

ప్రజాశక్తి-బాడంగి

బాడంగి మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని ఓ కుగ్రామం.. ఎరుకులపాకలు. చుట్టుపక్కల మండలాల ప్రజలకు, మరీ ముఖ్యంగా రైతులకు పరిచయం అక్కర్లేని గ్రామం ఇది. దశాబ్దాలుగా అక్కడి ప్రజలతో రైతులకు ఉన్న అనుబంధం అలాంటిది. సుమారు 120 ఇళ్లు ఉన్న ఈ గ్రామంలో అందరూ ఎరుకుల సామాజిక తరగతి ప్రజలే. వ్యవసాయ, ఇంటి పనుల్లో ఉపయోగించే వెదురు వస్తువులు తయారు చేస్తుంటారు. వివాహాది శుభకార్యాలకు మందుగుండు సామగ్రి కూడా సరఫరా చేస్తుంటారు. అక్కడి ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ, మార్గనిర్దేశిగా నిలుస్తున్నారు... ఎంపిటిసి పాలవలస గౌరు. పదవులతో సంబంధం లేకుండా అనునిత్యం గ్రామంలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. అందుకే ఆయనంటే గ్రామస్తులకు ఎనలేని అభిమానం. అందరూ ఆయన్ను పెద్దదిక్కుగా భావిస్తుంటారు.

పాలవలస గౌరు

తమ సామాజిక తరగతి ప్రజల అభివృద్ధి, అభ్యున్నతి కోసం గౌరు నిరంతరం శ్రమిస్తున్నారు. 1995లో లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్‌గా పాలవలస గౌరు తొలిసారి ఎన్నికయ్యారు. 2006, 2021లో గజరాయునివలస ఎంపిటిసిగా గెలుపొందారు. 2006లో మండల విప్‌గా ఎన్నికయ్యారు. 2018లో బొబ్బిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. పాలవలస గౌరు సేవలను గుర్తించి, టిడిపి ఎస్‌టి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆయనను 2023లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియమించారు. గౌరు సతీమణి పాలవలస పార్వతి 2021లో లక్ష్మీపురం సర్పంచ్‌గా ఎన్నికయ్యారు.

ఎస్‌టిల చెంతకు అభివృద్ధి ఫలాలు

జిల్లాలోని ఎరుకుల సామాజిక తరగతి అభివృద్ధి బాధ్యతను పాలవలస గౌరు తన భుజాన వేసుకున్నారు. ఐటిడిఎ ద్వారా అందించే ట్రైకార్ రుణాలను వారికి మంజూరయ్యేలా చేసి, జీవనోపాధికి ఊతం కల్పించారు. ఇలా 93 యూనిట్లు మంజూరు చేయించారు. ఒకప్పుడు ఎరుకులపాకలు గ్రామంలో ఇళ్లన్నీ పూరిగుడిసెలే ఉండేవి. గౌరు చొరవతో ఆ గ్రామంలో ఇళ్లన్నా పక్కా భవనాలుగా మారాయి. సిసి రోడ్లు, డ్రెయిన్లు ఏర్పాటుచేసి, అభివృద్ధికి బాటలు వేశారు. పూర్వ కలెక్టర్ ఎం.ఎం.నాయక్ ద్వారా రూ.3.50 లక్షలు నిధులు మంజూరు చేయించి, గ్రామంలో తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. జల జీవన్ మిషన్ నిధులు మంజూరు కావడంతో వాటితో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణంతో పాటు ఇంటింటి కుళాయిలు ఏర్పాటు కానున్నాయి.

పాఠశాల సమస్యను విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే బేబినాయనతో కలిసి వివరిస్తున్న ఎంపిటిసి పాలవలస గౌరు

- పాలవలస గౌరు.. 'అమ్మ భగవాన్' పేరిట బాణసంచా ఏజెన్సీని ఏర్పాటుచేసి, ప్రొప్రైటర్‌గా వ్యవహరిస్తూ 40 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వివాహాలు, ఇతర శుభకార్యాలయాలకు వీరంతా మందుగుండు సామగ్రి తయారు చేసి, జీవనోపాధి పొందుతున్నారు.

విద్యార్థుల భవిష్యత్తు కోసం..

గత ప్రభుత్వ హయాంలో 117 జిఒను తీసుకొచ్చిన జిల్లాలోని అనేక పాఠశాలలను విలీనం చేశారు. అందులో ఎరుకుల పాకలులోని ప్రాథమిక పాఠశాలలోని 3, 4, 5 తరగతులను గజరాయునివలస ప్రాథమికోన్నత పాఠశాలలో కలిపేశారు. దీంతో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే అంతర్రాష్ట్ర రహదారి మీదుగా 13 మంది చిన్నారులు ప్రమాదకర పరిస్థితుల్లో నడుచుకుంటూ, సైకిళ్లపై రాకపోకలు సాగిస్తున్నారు. తమ గ్రామంలోని పాఠశాలలోనే 3, 4, 5 తరగతులను కొనసాగించాలని ఎంపిటిసి పాలవలస గౌరు పోరాటం సాగించారు. గ్రామస్తులు, విద్యార్థులతో కలిసి నిరసనలు చేపట్టారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, స్థానిక ఎమ్మెల్యే బేబినాయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రీవెన్స్‌లో జాయింట్ కలెక్టర్, డిఇఒ ప్రేమ్‌కుమార్‌కు వినతులు అందజేశారు. దీంతో స్పందించిన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇటీవల ఎంఇఒ వచ్చి, విచారణ చేపట్టారు.

మార్గదర్శి జయప్రకాశ్

మాజీ ఎమ్మెల్యే తెంటు జయప్రకాశ్‌ను ఆదర్శంగా తీసుకుని, పాలవలస గౌరు రాజకీయ రంగ ప్రవేశం చేశారు. ఆయన అడుగుజాడల్లో నడిచి, అంచలంచెలుగా ఎదిగారు. ఇప్పటికీ మార్గదర్శి జయప్రకాశ్ చూపిన మార్గంలోనే నడుస్తున్నానని, పేద ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తున్నానని చెప్పడం గమనార్హం.

కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం

జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు

తెంటు కాశీ నాయుడు
M.Sc., (P.hd)
చైర్మన్

PEN SCHOOL
PREPARES THE CHILD FOR THE SUCCESS

మరడాన రమాదేవి
M.Sc., B.Ed.,(P.hd)
ప్రిన్సిపాల్

పెరుమాళి - డి.గదబవలస రోడ్, పెరుమాళి, తెర్లాం, సెల్ : 9121372145, 7730094919, 8247643222

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు

శ్రీ వెంకటేశ్వర జూనియర్ కాలేజి
తెర్లాం, విజయనగరం జిల్లా

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు

వాసవి ఫెర్టిలైజర్స్
వాడాడ, బాడంగి మండలం, విజయనగరం జిల్లా

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

learn to serve   Education with values

IRIS
ENGLISH MEDIUM SCHOOL

NURSERY to X std;
opposite Fire Station Bobbili,
Mobile: 9640659557

For all Competative centre.

IIT, NTSE, Navodaya, Sainik School

All Round presentations & Innovative thoughts

Sri V. Vijaykumar Sarma
Director
Mrs. R. Vasantha Kumari
Correspondent
IRIS High School Bobbili

శ్రీ R.V.S.K.K. రంగారావు (బేబినాయన) గారు
MLA, బొబ్బిలి

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిత్యం ప్రజాసమస్యలపై వెలుగెత్తి చాటుతూ ప్రజాపక్షాన నిలిచిన ప్రజాశక్తి దినపత్రిక 43 వసంతాలు పూర్తిచేసుకొని 44వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు.

ఓ. వరప్రసాద్
TPS

మరియు సిబ్బంది

పట్టణ ప్రణాళికా విభాగం
బొబ్బిలి పురపాలక సంఘం

ప్రజాశక్తి
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అత్యున్నత లక్ష్యాలు...
ఉన్నత విలువలు...
అంకితభావంతో...
విపత్కర పరిస్థితులను అధిగమించి...
ప్రజాశక్తి అభివృద్ధికి కృషి చేస్తున్న పాత్రికేయులకు, సిబ్బందికి ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఎం. శ్యామ్‌సుందర్
ఎడి, వ్యవసాయశాఖ, బొబ్బిలి

ప్రజాశక్తి
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ R.V.S.K.K. రంగారావు (బేబినాయన) గారు
MLA, బొబ్బిలి

కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు

వుప్పల హరికుమార్
టిడిపి బొబ్బిలి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు

BHARATH DEFENCE ACADEMY
(RESIDENTIAL JUNIOR COLLEGE)

ఇంటర్ MPCతో పాటు ఉద్యోగాలు అడ్మిషన్లు జరుగుచున్నవి.

Kadari Raju, Director

Beside Z.P.High school Ground, Vizianagaram Road, Kothavalasa, 535183.
Contact: 814 222 8885, 832 836 3334, 9985 41 2929, 833 1000 746